నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 26 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మహిళలు అన్నింటిలో ముందుండాలని, అన్ని రంగాలలో రాణించాలని సీపీ.ఎన్. శ్వేత సూచించారు. సోమవారం గ్రామీణ నిరుద్యోగులైన మహిళలకు, యువతులకు కారు డ్రైవింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్థిక సహకారంతో 35 మందికి 30 రోజులపాటు నిపుణులైన డ్రైవర్లతో ఉచిత శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారని.. శిక్షణ పూర్తయిన తరువాత ఆసక్తి ఉన్న వారికి క్యాబ్ కొనుక్కోవడానికి, డ్రైవింగ్ స్కూల్ పెట్టుకోవడానికి యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫ్ ఇండియా బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ రాఘవ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ సత్యజిత్, డైరెక్టర్ రాజ లింగం, సిబ్బంది నజీమ్, నాగ రాజు ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, కానిస్టేబుల్ పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేసిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డు ప్రశాంత్‌నగర్ కాలనీలో రూ.45 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి టీఎస్‌హెచ్‌డీసీ చింతా ప్రభాకర్ సోమవారం భూమిపూజ చేశారు. కాగా ఆయనకు మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి ఘన స్వాగతం పలికి.. శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్నదన్నారు. నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న చింతా ప్రభాకర్‌ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కేటాయించిన రూ.50కోట్ల ప్రత్యేక నిధులతో సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. సీఎం కేసిఆర్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించారని.. మీ మద్దతు ఆశీర్వాదం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీణ శ్రీనివాస్, సీడీసీ మాజీ చైర్మెన్ విజయేందర్ రెడ్డి, అనురాధ రెడ్డి, మురళి, జలంధర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కుర్ర సత్యనారాయణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం తిరస్కరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు

మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు ప్రభుత్వం సిపార్స్ చేసిన గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై తిరస్కరించారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కార్మిక నాయకుడైన సత్యనారాయణను గవర్నర్ కోటాలో దాసోజు శ్రావణ్‌తోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ప్రభుత్వం సిఫార్సు చేసింది. కాగా ఆర్టికల్ 171(5) ప్రకారం సర్వీస్ సెంటర్‌లో ఎలాంటి సామాజిక సేవలు చేయలేదని గవర్నర్ కోట కింద నామినేట్ చేయడం కుదరదని తిరస్కరించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సంగారెడ్డి పట్టణంలోని ఫల పరిశోధన కేంద్రం వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి 27న(బుధవారం) ఉదయం 10:30 గంటలకు పుష్పమాలంకరణ ఉంటుందని.. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ జయంతోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు, అధికారులు ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు

వినాయక నవరాత్రులను పురస్కరించుకుని పటాన్‌చెరు మండలం పాశమైలారం, ముత్తంగి, చిట్కుల్ గ్రామాలలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన గణనాథుల మండపాలను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, ఆయా గ్రామాల సర్పం చులు కృష్ణ, ఉపేందర్, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీఐ రవీందర్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, అభిద్,మెరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నకిలీ పురుగుల మందులు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండాపూర్

నకిలీ పురుగుమందులు విక్రయిస్తూ రైతులను నష్టపరుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి జి.నర్సింలు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని హరిదాస్పూర్ గ్రామానికి చెందిన మన్నె సంజీవులు తన భూమిలో సాగు చేసిన పత్తి పంటకు మందులు పిచికారి చేయగా.. పంట మొత్తం ఎండిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వారు సోమవారం బాధిత రైతు పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నకిలీ పురుగుల మందు వల్లనే పంట మొత్తం ఎండిపోయిందన్నారు. కాబట్టి ఆ నకిలీ మందులను విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



రసవత్తరంగా కొనసాగుతున్న క్రీడలు

నవతెలంగాణ-సిద్దిపేట

అండర్ 19 విభాగంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ క్రీడలు పట్టణంలో రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య మాట్లాడుతూ కరోనా తర్వాత జరుగుతున్న ఈ క్రీడలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన ఉందన్నారు. వివిధ కళాశాలలో నుండి వాలీ బాల్, కబడ్డీకి బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. కోకో, త్రో బాల్ క్రీడలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి సూర్యప్రకాష్ , స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట పట్టణంలో పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి అన్నారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 భాగంగా సోమవారం స్థానిక సాయి కృష్ణవేణి హై స్కూల్‌లో స్వచ్ఛత హైసేవ, వెస్ట్ టు వాండర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పనికి రాని వస్తువులతో వివిధ రకాల కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పనికి రాని వస్తువులతో విద్యార్థులు తయారు చేసిన పరికరాలు అద్భుతమని అభినందించారు. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారా వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు, మున్సిపల్ సిబంది పాల్గొన్నారు.

మండుతున్న.. పప్పుల ధరలు



'పచ్చి బాలింతకింత పప్పు కాచిపోద్దామని... సేరు పప్పు కొనబోతే నాగులో నాగన్న... సెటాకంత రాకపాయే నాగులో నాగన్న' అన్న పాట అన్ని కాలాల్లోనూ అక్షర సత్యమే. మొన్నటిదాక టమాట ధరలు మండిపడ్డాయి. ఆ ధర కాస్త తగ్గిందోలేదో కూరగాయల ధరలు పైపైకి లేచాయి. తాజాగా పప్పుదినుసుల కాలమొచ్చింది. కంది పప్పు ధర డబుల్ సెంచరీకి చేరువైంది. పాలకులు ధరల నియంత్రణను గాలికొదిలేసిన పుణ్యమా అని మార్కెట్‌లో నిత్యవసరాల ధరలు అకాశానంటుతున్నాయి. ధరల భారాల్ని మోయలేక సామాన్యుడు తల్లడిల్లిపోతుండు. పప్పల ధరలు వారంలోనే 25 శాతం పెరిగే సరికి ఆసుపత్రుల్లో రోగులు, హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులు పప్పు కూరకు కాదు కథా..! పప్పుచారుకు నోచని పరిస్థితి నెలకొంది. పేద, సామాన్య కుటుంబాల్లో పప్పు వాడకాన్నే మానేసేలా ధరలు మండుతున్నాయి. పప్పు ధాన్యాల సాగు తగ్గిపోవడం, వర్షాల వల్ల పంట దెబ్బతినడం వల్ల పప్పుల సరుకు తగ్గి ధరలు పెరుగుతున్నాయి. ఫ్యూచర్ ట్రేడింగ్ విధానం తెచ్చి పాలకులు ధరల నియంత్రణను పట్టించుకోవడంలేదు.

- వారంలో 25 శాతం పెరిగిన రేట్లు
- డబుల్ సెంచరీ దిశగా కందిపప్పు ధర
- పెసర, శనగ, మినప పప్పుల ధరలూ పెరుగుదల
- పప్పుకూరకు దూరమవుతోన్న సామాన్యులు
- ఆసుపత్రుల్లో రోగులకు.. హాస్టల్స్, గురుకులాల్లో విద్యార్థులకు పప్పుకూర పెట్టలేని పరిస్థితులు
- దసరా పండగ పిండి వంటలపై తీవ్ర ప్రభావం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వారం పది రోజులుగా మార్కెట్‌కు వెళ్లి పప్పులు కొనబోతే ధరలు చూస్తే దడ పుడుతోందని మహిళలు వాపోతున్నారు. కంది, పెసర, శనగ, మినప, ఎర్ర వంటి పప్పుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. బయటి రాష్ట్రాల నుంచి రావల్సిన పప్పుధాన్యాలు రాలేదు. అధిక వర్షాల వల్ల పప్పుధాన్యాల పంటలు దెబ్బతినడంతో సరుకు ఆశించిన మేరకు మార్కెట్‌కు రావడంలేదు. దీంతో మార్కెట్‌లో ధరాలు ఉన్న సరుకును నిల్వ చేసి బ్లాక్ దందాకు పాల్పడుతున్నారు. పప్పుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న లక్షలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి.

డబుల్ సెంచరీ దిశగా కందిపప్పు ధర..

వారం రోజులుగా కందిపప్పు ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ నెల ప్రారంభంలో కిలో కంది పప్పు ధర రూ.120 ఉండేది. ప్రస్తుతం మార్కెట్‌లో కందిపప్పు కిలో ధర రూ.180 పైనే ఉంది. ఈ వారంలో ధర రూ.200 వరకు చేరే అవకాశముందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత ఎక్కువ మొత్తంలో వాడే పెసర పప్పు ధరలు కూడా పెరుగుతున్నాయి. రూ.160పైనే ధర పలుకుతోంది. మినప, శనగ, ఎర్ర పప్పుల ధరలు కూడా తక్కువేమీ లేవు. పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, నర్సాపూర్, జహీరాబాద్ వంటి పట్టణాల్లో పప్పుల కొనుగోళ్లు కూడా బాగా తగ్గాయి. ధరలు పెరగడంతో ప్రజలు పప్పుల కొనుగోల్ని తగ్గించారు. కిలో పప్పు కొనే కుటుంబం కాస్త పావుకిలోకు పరిమితమవుతున్నాయి.

పప్పుకూరకు సామాన్యుడు దూరం

మార్కెట్‌లో పప్పుల ధరలు పెరగడంతో సామాన్యులు పప్పుకూరకు దూరమయ్యారు. కంది, పెసర పప్పును ఎక్కువ మొత్తంలో వాడుతారు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో కంది, పెసర పప్పును వినియోగిస్తారు. ధర ఒకేసారి కిలోకు రూ.60 పెరిగే సరికి వాడడం మానేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో విద్యా ర్థుల కు రోజూ పప్పుకూర, పప్పుచారు పెట్టాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పెట్టే ఆహారంలో పప్పుకూర విధిగా ఉంటుంది. వీరితో పాటు అంగన్వాడీ కేంద్రాల్లోనూ పప్పు ఉం టుంది. ప్రొటీన్స్ లభించే పప్పుల వాడకంపై ధరల ప్రభావం తీవ్రంగా కనిపిస్తుంది. ధరలు పెరగడంతో ఆసు పత్రుల్లో కాంట్రాక్టర్లు, హాస్టల్స్‌లో అధికారులు పప్పుల్ని కొనుగోలు చేయడం తగ్గించారు. దీంతో భోజనంలో పప్పుకూర, చారు పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. హెూటళ్లలోనూ పప్పు కూరను తగ్గిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వందలాది గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌లో వేలాదిమంది విద్యార్థు లుంటున్నారు. వీరి భోజనంపై ధరల ప్రభావం బలంగా పడుతోంది.

తగ్గుతోన్న పప్పు ధాన్యాల సాగు

రాష్ట్రంలో పప్పుధాన్యాల సాగు తగ్గుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, నర్సాపూర్ ప్రాంతాల్లో కంది, పెసర, శనగతో పాటు ఇతర పప్పు ధాన్యాన్ని పండిస్తారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా ఏటేటా పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. పప్పుధాన్యాల సాగు చేసిన రైతుల అధిక వర్షాల వల్ల పంట దెబ్బతిని నష్టపోతున్నారు. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సహం లేకపోయే సరికి సాగు తగ్గిస్తున్నారు. పైగా వర్షాల వల్ల పంట నష్టమేర్పడుతోంది. మహారాష్ట్ర, ఏపీ ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు పప్పు ధాన్యాలు దిగుమతి అవుతాయి. ఫిబ్రవరి మాసంలో కొత్త పంట వస్తుంది. ఆ సమయంలో ధరలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఇతర రాష్ట్రాలో వర్షాల వల్ల పంటలు దెబ్బతినడం వల్ల ప్రారంభ సమయంలో అధిక ధర పలికింది. దీంతో ప్రస్తుతం పప్పుల ధరలు మండిపోతున్నాయి.

పప్పుల్ని నిల్వ చేస్తే చర్యలు :

- వనజాత, జిల్లా పౌరసరఫరాల అధికారి

మార్కెట్‌లో పప్పుల ధరలు పెరిగినందున వ్యాపారులు బ్లాక్ నిల్వలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. కొరత ఉన్నందున అధిక ధరలకు విక్రయించినా.. అక్రమంగా నిల్వ చేసినా వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకోబడుతాయి.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ముమ్మరం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ఎన్నికల సన్నద్ధతలో భాగంగా చేపడుతున్న ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, తుది ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ సామాగ్రి పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, భద్రతాపరమైన ఏర్పాట్లు ,తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించి ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి, రెండు రోజుల లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన సిబ్బంది నుండి తక్షణమే వివరాలు తెప్పించుకుని, ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్లో ఉండకుండా అన్నింటిని గడు వు తేదీ లోపు అప్లోడ్ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి నీటి వసతి, టాయి లెట్స్, విద్యుత్, ర్యాంపులు వంటి వసతులను పరిశీలించాలని సీఈఓ సూచించారు. ఓటరు తుది జాబితా రూపకల్పనకు ముందు ప్రతి నివాస ప్రాంతంలో ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షణ జరపాలని, ఒకే ఇంట్లో ఆరుగురు అంతకంటే ఎక్కువసంఖ్యలో ఓటర్లు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలన చేసి ఇంటి నెంబరు, ఇతర వివరాలను తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అదేవిధంగా ఓటరు జాబితా నుండి తొలగించిన పేర్లను మరో మారు క్షుణ్ణంగా పరిశీలించాలని, తుది ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులకు ఆస్కారం ఉండకూడదన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితాలో తప్పిపోరాదని తెలిపారు. ఈ.ఆర్.ఓల స్థాయిలో ప్రతి వారం క్రమం తప్పకుండా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల గురించి తెలియజేయాలని, వారి నుండి వచ్చే అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సీఈఓ సూచించారు. గత 2018 ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ సీఈఓ దృష్టికి తెచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ నగేష్ ,రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

రూ.14 కోట్లతో గుమ్మడిదల సమగ్రాభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 5 కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల ప్రారంభం
- జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో రూ.1.25కోట్లతో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల కేంద్రమైన గుమ్మడిదలను రూ.14 కోట్లతో సమగ్ర అభివృద్ధి చేయడంతో పాటు, కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ సంఘం, విశ్వకర్మ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, యాదవ సంఘ ం, మాల సంఘం ఆత్మగౌరవ భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభిం చారు. జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో కోటి 25 లక్షల రూపాయలు, హానర్‌ల్యాబ్ సంస్థ సౌజన్యంతో రూ.15లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను నేడు అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతు న్నామన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గుమ్మడిదల గ్రామమ న్నారు. గత పదేండ్ల కాలంలో రూ.14 కోట్లతో సమగ్ర అభివృద్ధి చేపట్టామన్నారు. ప్రతీ గల్లీలో సీసీరోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువ లు, మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు, ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కుల సంఘాల ఆత్మగౌరభవన నిర్మాణాలకు రూ.30 లక్షల సొంత నిధులు అందించామన్నారు. గ్రామాల్లో సొంతింటి కలని సహకారం చేసేందుకు నిరుపేదలకు 75 గజాల ఇళ్లస్థలం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నావన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే జీఎంఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ చిదు పద్మ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, అభిశెట్టి రాజశేఖర్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, వివిధ సంఘాల అధ్యక్షులు, కుల సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు షేక్ హుస్సేన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్'కు అద్భుత స్పందన



నవతెలంగాణ-అమీన్‌పూర్

వినూత్న బోధన, స్వదేశీ పరిశోధన నేతృత్వంలోని పాఠ్యాంశాలతో 22 ఏండ్లుగా నడుస్తున్న సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బీరంగూడలోని స్కూల్ ఆవరణలో 'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' అనే ఛారిటబుల్ పాప్ - అప్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ ప్రత్యేక ఈవెంట్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ఈ స్టోర్ల నుంచి నిరుపేదలు తమకు కావాల్సిన వస్తువులను తీసుకెళ్లారు. ఆ వస్తువులను తీసుకెళ్లేటప్పుడు వారి ముఖాల్లో వెల్లి విరిసిన ఆనందం మాటల్లో వర్ణించలేం. సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే 'ఆర్ట్ ఆఫ్ గివింగ్' పై ప్రోత్సాహించడమే ఈ మిషన్ లక్ష్యం. ఈ ఉదారత సేవ కోసం సిల్వర్ ఓక్స్ ఇంటర్నే షనల్ స్కూల్ విద్యార్థులు తమ ఇళ్లు, బంధువులు, స్నేహితుల ఇళ్ల దగ్గర నుంచి ఉపయోగించని, అనవసరమైన వస్తువులు, పుస్తకాలు, బొమ్మలు, బట్టలు, స్కూల్ బ్యాగులు, బూట్లు ఇతర వస్తువులను సేకరించారు. అవి ఈ స్టోర్ లో నిరుపేదల కోసం ఉంచారు. కమ్యూనిటీలు కూడా తమ వంతు సహకారం అందించాయి. సమాజంలోని అణగారిన వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో పిల్లలు, పెద్దలు ఆయా పాఠశాలలకు విచ్చేశారు. వ్యక్తిగత లేదా కుటుంబానికి అవసరమైన వస్తువులను పట్టుకెళ్లారు. సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' చిన్న వయస్సులోనే పాఠశాల విద్యార్థులకు కేరింగ్, షేరింగ్ పై అవగాహన పెంచుతుంది. అన్ని వర్గాల శ్రేయస్సుకు దోహదపడే కరుణ, సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా ఎదగడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. స్ట్రీట్ స్టోర్ పాఠశాల ప్రధాన కార్యక్రమం 'నేను, నా దేశం, మేము కలిసి పెరుగుతాం' అని ప్రారంభించబడింది. ఏడాది పొడవునా అనేక సామాజిక బాధ్యత కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ చొరవ కింద అలాంటి మరొక కార్యక్రమం 'దేశం కోసం నాణేలు', ఇక్కడ విద్యార్థులు సుమారు రూ. కోటీ యాభై లక్షలు అందించారు. గ్రామీణ ప్రాంతాలలోని పిల్లల విద్యకు ఇది దోహదపడింది. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్, విశాఖపట్నంలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌లోని నాలుగు క్యాంపస్‌లలో నిర్వహించారు. సామాజిక బాధ్యత అనేది సహజమైన అభ్యాస ంగా మారుతుంది. ఈ కార్యక్రమంలో సిల్వర్ వర్క్స్ ఇంటర్నే షనల్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట మాచిరెడ్డిపల్లి రైతుల ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 81లో గల రైతులకు ధరణి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 81లో గల రైతులకు ధరణి వచ్చిన నాటి నుంచి కొత్తపాసు పుస్తకాలు ఇవ్వకపోవడంతో.. వారికి రైతుబంధు గానీ, బ్యాంకు రుణాలు గానీ అందడం లేదన్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇదే సర్వే నెంబర్‌లో ఒకేసారి దరఖాస్తు పెట్టిన వారిలో కొందరికీ ఇచ్చి.. మరికొందరికీ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. లేని యెడల వారం రోజుల తర్వాత ఆర్డీవో కార్యాలయం ఎదుట పశువులను తొలుకొచ్చి కుటుంబ సభ్యులతో సహా నిరసన చేపడుతామన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆర్డిఓ కార్యాలయంలోనే ఉంటామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరసింహులు మాట్లాడుతూ.. గతంలో పాసు బుక్కులు ఉండి.. సాగులో ఉన్నప్పటికీ వారికి కొత్తగా పాసు పుస్తకాలు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే వారందరికీ పాసు పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఈ నిరసనలో రైతులు శేఖర్, మొగులయ్య, రాములు, రవి, అబ్దుల్ రషీద్ మియా, నాంచారి దేవయ్య, సంసన్, మైపాల్ ,లక్ష్మయ్య, సబెర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి



- వారి గుడిసెలను తొలగించడం అన్యాయం
- తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డిలో భారీ ర్యాలీ
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- వ్యక్తిగత దరఖాస్తులతో కలెక్టర్‌కి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కేవల్ కిషన్ భవన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ శరత్‌కు వ్యక్తిగత దరఖాస్తులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి.రామచందర్, ఎం. నర్సిములు మాట్లాడుతూ.. కంది మండల కేంద్రంలోని 615 సర్వే నెంబర్ గల ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 15 ఏండులగా పేదలు కిరాయి ఇండ్లలో ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్కో ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి.. కందిలో ఉన్న పేదలకు మాత్రం కనీసం స్థలాలు కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇదే 615 సర్వే నెంబర్‌లో ఎకరాల చొప్పున కొందరు కబ్జాలకు పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకుని.. రెక్కాడితే గానీ డొక్కాడని పేదలకు స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడం అన్యాయమన్నారు. పేదల న్యాయం జరిగేంత వరకు సీపీఐ(ఎం) అండగా ఉండి.. పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కంది మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ వ్యాకస జిల్లా కమిటీ సభ్యులు సుజాత, శేఖర్, మండల నాయకులు నర్సిములు, సువర్ణ, నసీమా, సాబేర్, ఆనంద్, సంజీవులు, బూలి, శివాజీ నాయక్, మల్లయ్య, జునేత్, ఆహత్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్రామపంచాయతీ కార్మికులకు మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్మికులు 34 రోజులపాటు సమ్మె చేపడితే.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొన్ని హామీలు ఇచ్చారని.. నెలలు గడుస్తున్నా అవి అమలు నోచుకోలేదన్నారు. వెంటనే ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రెగ్యులర్గా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచించకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్, నాయకులు సంగమేశ్వర్, నగేష్, కిష్టయ్య, వెంకటయ్య, రాజు, లక్ష్మి పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ డిపిఓకు వినతిపత్రం అందజేశారు.

రోడ్డుకిరువైపుల ఉన్న ముండ్ల చెట్ల తొలగింపు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామం నుంచి మద్దూరుకు వెళ్లే నర్సరీ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముండ్ల చెట్లను ముస్త్యాల సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి జేసీబీ సాయంతో సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా మూల మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధ్యక్షులు పెద్దింటి మహేందర్, మొగుళ్ళ భాస్కర్, రాజలింగం, కిష్టయ్య,లింగం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 26 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఖాన్‌మైలకు చెందిన మాసుల్దారి ఇబ్రహీంకు రూ.60,000, కైసర్ బేగంకు రూ.1,50,000, ఆర్యనగర్ నివాసి తుల్జారామ్‌కు రూ.1,25,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను షేక్ ఫరీద్ అందజేశారు. ఈ సందర్భంగా చెక్కుల పొందిన వారు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎంపీ బీబీ పాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి.రాములు నేత, మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ జహంగీర్, మొహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ యునిస్, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ అక్రం, మేరాజ్ పటేల్, సిరాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాలకు సమ ప్రాధాన్యత

నవతెలంగాణ-అమీన్‌పూర్



కుల మతాలకు అతీతంగా అన్ని ప్రార్థనా, దేవాలయాల అభివృద్ధికి, నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విరాళాల పరంపర కొనసాగుతూనే ఉంది. మున్సిపల్ కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన మస్జిద్ ఏ అమీనా అలంగీర్ నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతగా రూ.20 లక్షల అందించగా, సోమవారం మరో రూ.30 లక్షలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 175కు పైగా నూతన దేవాలయాలు, వందకు పైగా మసీదులు, చర్చిలు సొంత నిధులతో నిర్మించినట్టు చెప్పారు. అనంతరం వాణినగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళాన్ని అందించారు. మసీదు నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ కు మసీదు కమిటీ ప్రతినిధులు, మత పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మసీదు కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



డి.బి రాములు చిత్రపటానికి మఠం బిక్షపతి నివాళ్లు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ డిబి నాగభూషణం సోదరుడు జోగిపేట ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు డి.బి. రాములు ఇటీవల అకాల మరణం చెందారు. కాగా సోమవారం జరిగిన దశదిన కర్మలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి పాల్గొని.. మృతుడి చిత్రపటానికి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హెచ్. రామా గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, కోఆప్షన్ మెంబర్ లు అల్లే శ్రీకాంత్, ఫైజల్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు చాపల వెంకటేశం, అల్లె గోపాల్, గణేష్, మారుతి, విజయ్ లు పాల్గొన్నారు.



గుల్బర్గాలోని దర్గాను దర్శించుకున్న వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాలోని హజ్రత్ ఖాజా బందెనవాజ్ గేసు ధరాజ్ రహమతుల్లా అలయ్ దర్గాను ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. చద్దర్ ఎక్కించి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.తరుణ్, నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్, మహ్మద్ మోహిజ్, మహ్మద్ యూసుఫ్,మహ్మద్ షరీఫ్, అమీన్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్రిమోనియల్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకల్లో పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణంలోని రాజంపేటలో తెలంగాణ మాట్రిమోనియల్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం హాజరయ్యారు. కాగా ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. ఎవరికి ఏ ఆపద వచ్చినా.. పట్నమాణిక్యం ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. అసోసియేషన్ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షణ టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

తమిళనాడులోని అరుణాచల గిరిప్రదక్షణ చేయాలనుకునే వారికి టీఎస్ఆర్టీసీ తీసుకువచ్చిన ప్రత్యేక ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలని బిల్ డిపో మేనేజర్ సుధాకర్ రావు అన్నారు. పౌర్ణమి సందర్భంగా సెప్టెంబర్ 29న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును భేల్ డిపో నుంచి నడపుతున్నట్లు చెప్పారు. సర్వీస్ నెంబర్ 98886 గల బస్సు సెప్టెంబర్ 27న రాత్రి 07 గంటల కు భేల్ డిపో నుండి బయలుదేరి 09 రాత్రి ఎంజీబిఎస్ చేరుకొని.. అక్కడ నుంచి అరుణాచలం బయలుదేరుతుందని వివరించారు. కాణిపాకం(ఆంధ్రప్రదేశ్‌లోని) విఘ్నేశ్వర దర్శనా నంతరం, వేలూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం .. అటు పిమ్మట సెప్టెంబర్ 28న రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరిప్రదక్షిణ పూర్తయిన తర్వాత సెప్టెంబర్ 29 తేదీన మధ్యాహ్నం 02 గంటలకు బయలుదేరి సెప్టెంబర్ 30 వ తేదీన ఉదయం 06 గంటలకు భేల్ చేరుకుంటుందన్నారు. బెల్ డిపో నుంచి ఒక్కొక్కరికి రూ. 3890, ఎంజీబీఎస్ నుంచి రూ.3690 ఉన్నద న్నారు. ఈ టూర్ ప్యాకేజీ సంస్థ అధికారిక వెబ్సైట్ టీఎస్ ఆర్టీసీ ఆన్‌లైన్ డాట్‌ఇన్‌లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవా లన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు తమ దగ్గరలోని బస్ స్టాండ్‌తో పాటు సమీప టిఎస్ఆర్టిసి రిజర్వేషన్ కౌంటర్లు బుక్ చేసుకోవచ్చన్నారు. టూర్ ప్యాకేజీకి సంబంధి ,ంచిన పూర్తి సమాచారం కోసం సెల్ నెంబర్ 9959226149,7659029882. నంబర్లలో సంప్రదించాలని కోరారు.



రూ.50 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో నూతనంగా రూ.50 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ కింద మంజూరైన నిధులతో సీసీరోడ్డు పనులను సోమవారం చేపట్టారు. కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతిలు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డులో అవసరమున్న చోట సీసీ రోడ్డు పనులు, మురికి కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ దుర్గేష్, బీ ఆర్ఎస్ నాయకులు నాగరత్నం గౌడ్, రవీంద్ర గౌడ్, నాగరాజ్,దుర్గేష్, శ్రీనివాస్, దశరథ్, ప్రభు, మల్లేశం, రాకేష్, రమేష్, మల్లయ్య సత్తయ్య, కార్తిక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్,పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి

- ఈఎస్ఐ, పీఎఫ్ ,ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి
- ప్రారంభమైన ఆశా వర్కర్ల సమ్మె..











నవతెలంగాణ-పటాన్‌చెరు

రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ఆశా వర్కర్లు సమ్మెలోకి దిగారు. ప్రాణాలకు తెగించి గత కొన్నేండ్లుగా విధులు నిర్వహిస్తున్నా.. తమకు కనీస వేతనం ఇవ్వట్లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనంతో పాటు..ఈఎస్ఐ, పీఎఫ్ ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

పటాన్‌చెరులో ఆశా వర్కర్ల సమ్మెను సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. ఆశా వర్కర్ల కు పని భారం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వారికి ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. ప్రస్తుతం వారికి రూ.9 వేల పారితోషకం మాత్రమే వస్తున్నదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని వచ్చే వేతనాలు ఎక్కడ సరిపోవడం లేదన్నారు. అలాగే వారికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత 15 ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత లేక అల్లాడుతున్నారన్నారు. ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు,ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధించుకునేంతవరకు సమ్మె విరమించ బోమని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, ఆశలు గీత, హైమవతి, మాధవి, వనజ, వైష్ణవి, వీరమని, సరిత, లక్ష్మీ పాల్గొన్నారు.

కంది : కంది తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది ఆశా వర్కర్లు గత 18 ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారన్నారు. రిజిస్టర్లు రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని విధానం, బిపి, షుగర్, థైరాయిడ్ లాంటి జబ్బులను గుర్తించడం, గర్భిణులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు సేవలు అందిం చడం లాంటి ఎన్నో రకాల పనులు చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి.. విధులు నిర్వహించారన్నారు. అలాంటి వారికి కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ ,ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, సుమలత, దేవమ్మ, సులోచన, సవిత, సావిత్రి, హేమలత, ఉమా శోభారాణి, కవిత, వినోద తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : స్థానిక గాంధీ పార్క్ ఎదుట ఆశా వర్కర్లు సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెను సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో కూడా ఆశా కార్యకర్తలు ప్రాణాలకు తెగించి సేవలు అందించారని, వారిని మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో ఆశాలు యశోద, రేణుక, మానెమ్మ, శిరీష, లక్ష్మి, మరియా పాల్గొన్నారు.

సదాశివపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ పాల్గొని మాట్లాడారు. కనీస వేతనాలు ఇవ్వకుండా ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. గతంతో పోలిస్తే ఆశా వర్కర్లపై పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. పారితోషకంతో పాటు పారితోషకాలు లేని అనేక అదనపు పనులను ప్రభుత్వం చేయిస్తున్నదన్నారు. వచ్చే పారితోషకం కూడా అందరికీ సరిగా రావడం లేదన్నారు. కరోనా కాలంలో ఆశా వర్కర్ల పాత్ర చాలా కీలకమైందన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారికి రూ.18 వేల కనీస వేతనం, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ శశికళ, స్వప్న, స్వరూప, మాధవి, శోభ, యాదమ్మ, వాణి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, పలువురి సంఘీభావం..

నవతెలంగాణ-జిన్నారం



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఆశా వర్కర్ల బృందం సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు.ఈ సమ్మె శిబిరానికి జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ పార్టీ శ్రేణులతో హాజరై సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ సంఘీభావం తెలిపారు. కాసేపు దీక్ష శిబిరంలో కూర్చుని ఆశా వర్కర్ల సమస్యలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్, వడ్డే కృష్ణలు మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు సమ్మెకు దిగినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి కూడా ఫ్రంట్ లైన్ లో ఉండి సేవ చేసిన వారిని కూడా ప్రభుత్వం గుర్తించకపోవడం సరికాదన్నారు. వారి డిమాండ్‌లను వెంటనే ప రిష్కరించాన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఆశా వ్వర్కర్లు నాగమణి, నజీమాల బృందాలు, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేంద్ర గౌడ్, బృందం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పాల్గొని మాట్లాడారు. గత 18 ఏండ్లుగా ఎన్నో రకాల సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వకపోవవడం సరికాదన్నారు. వెంటనే వారికి రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు తుల్జమ్మ అనిత,విజేత, అమృతమ్మ బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : సమస్యల పరిష్కారానికి పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం స్పందించకపోవడంతో.. సమ్మెను ప్రారంభించినట్టు ఆశా వర్కర్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు భారతి, లక్ష్మి, సాయవ్వ, సుజాత, తులసి, రేష్మ బేగం, కవిత, మాలంబి తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆశా వర్కర్లు సమ్మె చేపట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు నెలల పిఆర్సి, ఏరియార్స్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడానికి సమ్మెబాట పట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంతి, జిల్లా సభ్యురాలు లక్ష్మి నరసమ్మ, ఆశలు లావణ్య, సుజాత, భార్గవి, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ స్థాయిలో గర్భిణీలకు, బాలింతలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఎల్లవేళలా గర్భవతుల వెంట ఆసుపత్రులకు వెళ్లి డెలివరీ అయ్యేంతవరకు వారి యోగక్షేమాలకు తెల్సుకుంటూ పక్కనే ఉంటున్నామన్నారు. అలాంటి తమపై గ్రామీణ స్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు అధికారుల ఒత్తిడి ఉన్నదని.. ఈ ఒత్తిడిని, పరిభారాన్ని తగ్గించి వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర, అనురాధ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సీసీ కెమెరాలతో మరింత భద్రత


నవతెలంగాణ-అమీన్‌పూర్



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న నూతన కాలనీల్లో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ ఫోర్త్ ఫేజ్ కాలనీలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మండే మార్కెట్ చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జయలక్ష్మి నగర్ వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించటంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతు న్నాయన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ పాండు రంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద అన్నదానం

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల కేంద్రంలో ఆగ్రోస్ సెంటర్ వద్ద స్వామి వివేకానంద యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా హాజరై భోజనాలను స్వీకరించాలని ఆ సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బెస్త గణేష్, ఈసోజిపేట పాండు, కంబాలపల్లి సురేష్, 12వ వార్డు సభ్యులు మంగలిరాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్‌లో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం-2023ని పురస్కరించుకుని ఆరోగ్య వ్యవస్థలను మెరుగుపరచడంలో ఫార్మసిస్టుల పాత్ర అనే అంశంపై ఒకరోజు జాతీయ సింపోజియాన్ని సోమవారం నిర్వహించారు. ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలను కూడా ఈ సందర్భంగా జరుపుకున్నారు. ప్రపంచ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన కృషి చేసిన ఫార్మాసిస్టులను గౌరవించేందుకు ప్రతియేటా సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట దినోత్సవాన్ని జరుపుకుంటారు. గౌరవ అతిథులుగా హెటిరో డ్రగ్స్ సీడీఎంఏ ఫార్మకో విజిలెన్స్ గ్లోబల్ హెడ్ డాక్టర్ వె.శ్రీధర్ రెడ్డి, డైనోసోల్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.ఎస్.ముజీబుద్దీన్ పాల్గొని, వర్ధమాన ఫార్మసిస్టులకు పరిశ్రమపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఫార్మసిస్ట్ సమగ్రాభివృద్ధి ప్రాముఖ్యతను డాక్టర్ శ్రీధర్ రెడ్డి నొక్కి చెప్పారు. చదివే పాఠ్యాంశాలపై పట్టు సాధించి, పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. పరిశ్రమ చికిత్సా రంగాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని, ఆయా సంస్థలను అర్థం చేసుకుని, ఆధునికతను అందిపుచ్చుకోవాలన్నారు. ఔషధ పరిశ్రమ వృద్ధి సామర్థ్యం గురించి చెబుతూ, 2030 నాటికి ఆ పరిశ్రమ విస్తరణ రూ.130 కోట్లకు పెరుగుతుందని ముజీబుద్దీన్ అంచనా వేశారు. క్లినికల్ డేటా సైన్స్, మెడికల్ మానిటరింగ్, ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్, కృత్రిమ మేధ ఆధారిత క్లినికల్ డేటా అనలిటిక్స్ వంటి రంగాలలో పెరుగుతున్న అవకాశాలతో పాటు ఫార్మసిస్ట్ నిర్వహించాల్సిన వివిధ విధులు, పెంపొందించుకోవాల్సిన సామర్థ్యాలను వివరించారు. తొలుత, అతిథులు ఇద్దరినీ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ స్వాగతించి, సత్కరించారు. డాక్టర్ శ్రీకాంత్ పాడిన అన్నమయ్య కృతి, స్వప్నిక నృత్యం ఆహూతులను మంత్రముగ్దులను చేశాయి.పోస్టర్, వంటల పండగ, నృత్యం, వృక్షుత్వం, క్విజ్, క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

అంగన్వాడీల మానవహారం..

నవతెలంగాణ-జోగిపేట

అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని సీఐటీయు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ అన్నారు. సోమవారం జోగిపేట చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇరువైపుల వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రతను, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు మంగమ్మ, ఇందిరా, శశికళ, స్వరూప, శేఖమ్మ, పార్వతి, హిమబిందు, అరుణ, జయమ్మ, బాలమణి, ఈశ్వరమ్మ, సాయమ్మ, సుమిత్ర, ప్రమీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహ సీల్దార్, ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా.. సోమవారం మానవహారం నిర్వహించారు. వర్షంలో సైతం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి చంద్రన్న, అంగన్వాడి టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : ప్రభుత్వము దిగివచ్చి అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించే వరకు కొనసాగుతున్న నిరవధిక సమ్మెను విరమించే ప్రసక్తే లేదని అంగన్వాడి టీచర్లు తేల్చి చెప్పారు. సోమవారం మండల కేంద్రమైన వట్‌పల్లిలో ఎక్స్ రోడ్డు చౌరస్తాలో అల్లాదుర్గం, జహీరాబాద్, రాయిపల్లి రహదారి మీద సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించే వరకు ఎట్టి పరిస్థితులలోనూ సమ్మెను విరమించబోమన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను భాగస్వాములుగా చేసి.. సేవలను వినియోగిం చు కున్న ప్రభుత్వానికి.. వారి సమస్యల పట్ల చిత్తశుద్ధి లేకపోవ డం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నట్లయితే వచ్చే ఎన్నికల్లో మహిళల నుండి వ్యతిరేకత ఎదుర్కోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, అనుసమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.







సమ్మెకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి మద్దతు..

నవతెలంగాణ-సంగారెడ్డి



అంగన్వాడీ సమ్మెపై ప్రభుత్వము స్పందించాలని.. వారి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి(జగ్గారెడ్డి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మెకు సోమవారం ఆయన మద్దతు తెలిపి.. మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగులు న్యాయమైన సమస్యల మీద పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమ్మె చేస్తున్న వారిని బెదిరించడం సరికాదన్నారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమన్నారు. ఇలాగే చేస్తే భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి తప్పకుండా ఉద్యోగులు, ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, శశికళ ,రజిత, విజయ, సుజాత, అలీమా, లక్ష్మీ , సువర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలో అంగన్వాడీల బృందం సమ్మె శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. తాము చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని, ఉద్యోగ భద్రత కరువైందంటూ, రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసనలో అంగన్వాడీలు రాధిక, నాగమణి, సుజాత, జయమాల, భాగ్యలక్ష్మి బృందాలు పాల్గొన్నాయి.

కొండాపూర్ : సోమవారం మానవహారం నిర్వహించి అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పాల్గొని మాటాడారు. 45 ఏండ్లుగా ఐసీడీఎస్‌లో అంగన్వాడీలు పనిచేస్తున్నప్పటికీ.. వారికి కనీస వేతనం ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు, ఏసు మని, భ్రమరాంబ, అరుణ, లక్ష్మి, తదితర టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఆర్డీఓ కార్యాలయం నుంచి రాజీవ్ చౌరస్తా వరకు అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ.. గత 15 రోజులుగా అంగనావ్వడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొఠారి నర్సింలు యూ నియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణ కుమారి, శాంతా బాయి పూలమ్మ విద్యవతి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ అనిత, బాలమణి, , స్వరూప, లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఎంపీలకు సన్మానం



నవతెలంగాణ-చేగుంట

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సోమవారం హైదరాబాద్‌లో చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య, రాజిరెడ్డి, వడియారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను శాలువాతో సన్మానం చేశారు.

స్వచ్ఛ భారత్‌పై మహిళలకు అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

జప్తీ శివునూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ షరీఫ్ షేక్ అధ్యక్షతన స్వచ్ భారత్‌పై మహిళలతో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ సుజాత శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షరీఫ్, సుజాత లు మాట్లాడుతూ స్వచ్ఛ్ భారత్‌లో మహిళలే ప్రముఖ పాత్ర అని, మహిళల తోనే సాధ్యమన్నారు. ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఉంచాలని, చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన పంచాయితీ వాహనంలో విడి విడిగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీఫ్ షేక్, వైస్ ఎంపిపి సుజాత శంకర్‌తో పాటు ఉప సర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు నయీం, షాకీర్, స్వాతి, శాలెమ్మ, గంగయ్య, బాబు, పంచాయితీ కార్యదర్శి బాబు, అంగాన్వాడి టీచర్లు ఆశా వర్క్స్ ఫీల్డ్ అసిస్టెంట్ బాలమని, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మానేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-వెల్దుర్తి

ఆక్సిజన్ విజన్ లేజర్ కంటి ఆస్పత్రి మేడ్చల్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలో మానేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం స్థానిక సర్పంచి వెంకటలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి ఆసుపత్రి నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ సాయి పల్లవి సౌజన్య ఆధ్వర్యంలో 50 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఐదుగురికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. మిగతా వారికి మందులు ఉచితంగా అందజేశారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఆక్సిజన్ విజన్ లేజర్ కంటి ఆసుపత్రి మేడ్చల్ కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు హనుమన్నగారి శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణం ఇంద్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీని శాలువాతో సన్మానించారు. గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో జిల్లా రైతుబంధు కమిటీ అధ్యక్షులు సోములు, కౌన్సిలర్ మామిళ ఆంజనేయులు, కాలనీ ప్రెసిడెంట్ మాజీ, వైస్ ఎంపీపీ గోపాల్ రావు, మధుమోహన్ రావు, మాజీ సర్పంచ్ రామ్ చందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో మానేపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. జిల్లా నాయకులు మానేగళ్ళ రామకృష్ణ, బండి గోపాల కృష్ణ, పేట స్వామి ల ఆధ్వర్యంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ల సహకారంతో సంఘ సభ్యులు అడిగిన వెంటనే సొంత నిధుల నుంచి రూ.5 లక్షలను మంజూరు చేశారు. ప్రొసీడింగ్ కాపీని అందజేసినట్లు వారు తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పేట స్వామి ముదిరాజ్, గ్రామ ప్రధాన కార్యదర్శి బుచ్చి రాములు ముదిరాజ్, ఉపాధ్యక్షులు పూనే బోయిన సత్యనారాయణ ముదిరాజ్, కుమార్ ముదిరాజ్, రాముని ముదిరాజ్, నరసింహులు ముదిరాజ్, కోటేష్, దుర్గపతి, లింగం, ఉన్నారు.

స్వచ్ఛత సేవ కార్యక్రమంపై మహిళలకు అవగాహన



నవతెలంగాణ- చేగుంట

స్వచ్ఛత సేవా కార్యక్రమంపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజులు అన్నారు. చేగుంట మండలం చందాయి పేట గ్రామంలో సోమవారం సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళలకు ప్లాస్టిక్ మీద అవగాహన కల్పించారు. మహిళలకు ప్లాస్టిక్‌ను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, సెక్రటరీ కృష్ణ, వార్డు సభ్యులు, శోభన్, రమ్య లావణ్య, గ్రామ మహిళలు,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో మహిళ కమిషన్ చైర్ పర్సన్



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి సోమవారం నాడు అన్నదాన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండపోతుల గ్రామానికి చెందిన గొల్ల నారాయణకు 75 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి

- ఎంపీపీ మాసుల శ్రీనివాస్, డిపిఎం ప్రకాష్



నవతెలంగాణ-చేగుంట

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి, ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, డిపిఎం ప్రకాష్‌లు అన్నారు. చేగుంట మండల కేంద్రం రైతు వేదికలో సోమవారం మండల సమైక్య ఆధ్వర్యంలో 19 వార్షికోత్సవ మహాసభ మండల అధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్, డి పి ఎం ప్రకాష్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి డిపిఎం ప్రకాష్ మాట్లాడుతూ మండల సంఘాలు, గ్రామ సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలని, సమన్వయంతో ముందుకు వెళ్లి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. మండల స్థాయి సిబ్బంది గ్రామాలలో మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి, వాటిని రెగ్యులర్‌గా కట్టే విధంగా చూడాలని, పెండింగ్ లోన్లు, ప్రతి లోన్‌పై మండల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పేదరిక నిర్మూలన సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మహిళలందరూ అన్ని రంగాలలో ముందుకు వెళ్లి ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంజి లాలు నాయక్, ఏపీఎం లక్ష్మీనరసమ్మ, కార్యదర్శి సునీత, కోశాధికారి ప్రమీల, సీసీలు రామస్వామి, అంజా నాయక్, స్వామి, శ్వేత, మమత, వివో లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో దంపతుల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని తుక్కాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శివగణేష్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గ్రామానికి చెందిన ఆరె పశుపతి, మీనా దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏటా వినాయక ఉత్సవాలు సుఖ సతోషాలతో నిర్వహించుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆదేవిధంగా గ్రామంలోని పాడిపంటలు పుష్కలంగా ఉండాలని, ప్రజలందరికీ వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరడం జరిగిందన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- రూ. 18 వేల ఫిక్స్ వేతనం చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం





నవతెలంగాణ-మెదక్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు సేవలందిస్తూ అన్ని రకాల జబ్బులను గుర్తిస్తూ అవసరమైన మందులను అందజేస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గతంతో పోలిస్తే ఈ మధ్య కాలంలో ఆశాలకు పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దావఖానాల్లో పని చేయాలని ఆశాలకు ప్రభుత్వం చెప్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల సేవలు అందిస్తున్న ఆశాలకు ఫిక్స్ వేతనం ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆశాలతో రిజిస్టర్ రాయించడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, అన్ని రకాల జబ్బులకు మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ వర్కర్ల పారితోషకాలు రూ. 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పారితోషకం లేని అదనపు పనులను ఆశలతో చేయించకూడదన్నారు. ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ను ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకులు స్వప్న, మంజుల, పద్మ రాణి, చంద్రకళ, లక్ష్మి, గంగ, యశోద, నవనీత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పారితోషికాలను రూ.18 వేలకు పెంచాలి

నవతెలంగాణ-నర్సాపూర్

అంగన్వాడీలకు పారితోషకాలను రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పిలుపులో భాగంగా శివ్వంపేట మండల కేంద్రంలో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి హాజరై సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారని రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం వంటి పనులు చేస్తున్నారన్నారు. వీటితోపాటు గర్భిని, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రేణుక, గోపమ్మ, సభిత,లక్ష్మి వెంకటమ్మ,అనసూయ,మాధవి, శ్యామల, స్వరూప, పద్మ మంజుల సునంద, మమత, స్వప్న,కృష్ణవేణి, రత్న వివిధ గ్రామాలలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే అవకాశం ఇవ్వరా

- సమావేశాన్ని నాలుగైదు అంశాలతోనే సరిపెట్టడం సరికాదు
- నేలపై కూర్చొని నిరసన తెలిపిన నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్
- వాడీవేడిగా జెడ్పీ సమావేశం, హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మెదక్

ప్రజా సమస్యలపై ప్రశ్నించే అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని, ప్రతిసారి జెడ్పీ సమావేశాన్ని తూతూ మంత్రంగానే నాలుగైదు అంశాలతోనే ముగించడం సరికాదని నిజాంపేట జడ్పిటిసి సభ్యులు పంజా విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జెడ్పీ చైర్ పర్సన్ హేమలతశేఖర్ గౌడ్ అధ్యక్షతన జెడ్పీ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికను జిల్లా అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా స్పందించిన నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఎక్కడ సక్రమంగా జరగలేదని, రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని, మాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతు బంధు పేరు చెప్పి యంత్ర లక్ష్మీ, సబ్సిడీ విత్తనాలు, ఇతర సబ్సిడీ పథకాలను ఎత్తేశారని ఆరోపించారు. మెదక్‌లో ఏర్పాటు చేసిన రెక్ పాయింట్ వద్ద ఎరువులు సక్రమంగా రావడం లేదని తెలిపారు. అలాగే మనఊరు మనబడి పథకం ద్వారా చేపడుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని, పనులు జరిగిన వాటికి బిల్లులు రాక కాంట్రాక్టర్లు అవస్థలు పడుతున్నారన్నారు. నిజాంపేటకు పిహెచ్‌సి మంజూరైందని స్వయంగా ఆరోగ్య మంత్రి చెప్పినప్పటికీ ఇప్పటికీ శంఖుస్థాపన చేయలేదన్నారు. సమస్యలు చర్చించాల్సిన జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు జెడ్పీ సమావేశానికి ఎందుకు రాలేరని ప్రశ్నించారు. సమస్యల పై నిలదిస్తున్న జడ్పిటిసి విజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు మాట్లాడకుండా అడుగడుగునా అడ్డుకున్నారు. దీంతో చర్చించే అవకాశం లేకపోవడంతో మనోవేదనకు గురైన జెడ్పీటిసి విజయ్ కుమార్ నేలపై కూర్చొని నిరసన తెలిపి సమావేశాన్ని బహిష్కరించారు. అయితే జెడ్పీటిసి అడిగిన ప్రశ్నలపై స్పందించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గతంలో యూరియా కోసం చెప్పులు క్యూలైన్‌లో పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ సమస్యే లేదని బదులిచ్చారు. కేంద్రం సహకరించకున్నా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని ఆకాంక్షించి ధాన్యం కొనుగోలు చేయించారన్నారు. అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జోక్యం చేసుకుని ప్రతిది నెగెటివ్‌గా తీసుకోవద్దని, సమస్య ఏదైనా ఉంటే సంబంధిత డిపార్ట్‌మెంట్ చర్చ వచ్చినపుడు చెప్పాలని సూచించారు. గత ప్రభుత్వాల హయాములో జరిగిన అభివృద్ధిని, తెలంగాణా వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని, ఉద్దేశ్య పూర్వకంగా బురద జల్లే ప్రయత్నం చేయొద్దని హితవు పలికారు. కేంద్రం జిల్లాకు ఒక్క నవోదయ విద్యాలయం, మెడికల్ కాలేజీని మంజూరు చేయని విషయాన్ని గుర్తు చేశారు. పలువురు జడ్పిటిసిలు, ఎంపిపిలు మాట్లాడుతూ మండల స్థాయిలో సమావేశాలకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని పలువురు జెడ్పీటీసీ, ఎంపిపిలు అసహనం వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ రాజర్షి షా ప్రతి సమావేశాలకు ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేగుంటలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, జిల్లా పంచాయితీ అధికారికి పిర్యాదుచేసిన పట్టించుకోలేదని స్థానిక జడ్పిటిసి మండిపడ్డారు. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే చేగుంటలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త మండలాల్లో ప్రకటించిన కెజిబివి లను వెంటనే ప్రారంభించాలని పలువురు సభ్యులు కోరగా వసతులతో కూడిన భవనాలు చూపిస్తే వెంటనే ప్రారంభిస్తామని డిఈఓ రాదకిషన్ తెలిపారు. అనంతరం జడ్పి చైర్ పర్సన్ హేమలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విదంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్పి సిఈఓ శైలేష్, జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సేవలు ప్రజలకు అవసరం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం



నవతెలంగాణ - మెదక్

అంగన్వాడీల సేవలు ప్రజలకు అవసరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘాల నాయకులతో చర్చలు జరిపి అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం పేర్కొన్నారు. సోమవారం 15వ రోజు అంగన్వాడీల సమ్మె లో భాగంగా మెదక్ ఆర్డీవో కార్యాలయం నుంచి స్థానిక పోస్టాఫీసు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడిలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం గత 15 రోజులుగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరువైందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీల సేవలు ప్రజలకు అవసరమని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం నష్టపోయే అవకాశం ఉందన్నారు. అంగన్వాడీ టీచర్లు రిటర్మెంట్ అయితే రూ. 2 లక్షలు, ఆయాలకు రూ. 1 లక్ష చొప్పున బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలకు పెంచుతూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నెలవారీ వేతనం రూ. 26 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సంఘాలతో చర్చలు జరపాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి స్వరూప, రిబ్కా, భాగ్య తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం

- హాజరైన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్



నవతెలంగాణ-కొల్చారం

జిల్లాస్థాయి కబడ్డీ క్రీడల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ బహుమతుల ప్రదానం చేశారు. మండలంలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఇందులో అండర్ 17లో మొదటి స్థానం చేగుంట, రెండవ స్థానంలో నర్సాపూర్ విద్యార్థులు నిలువగా అండర్ 14లో మొదటి స్థానం నర్సాపూర్, రెండవ స్థానంలో చేగుంట విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ హాజరై విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని కోరారు. జిల్లా స్థాయి నుంచే కాకుండా మున్ముందు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న విద్యార్థుల నైపుణ్యతను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అంతకు ముందు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు కిటికీలు ఏర్పాటు చేయాలని కోరగా, వారంరోజుల్లో సహకారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి అంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మండల సీనియర్ నాయకుడు పుల్లబోయిన మల్లేశం, చిలిప్‌చెడ్ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, దర్జి రాజు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా

- సబ్ సెంటర్లు జీపీ భవనాల నిర్మించడంలో అలసత్వం



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాలకు నాలుగు సబ్ సెంటర్లు ఏడు గ్రామ పంచాయతీ భవనాలు మంజూరైనట్లు సంబంధిత అధికారి ఏఈపి ఆర్ జుంకీలాల్ తెలిపారు. సోమవారం మండల పరిధిలో మానేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మార్కండేయ దేవాలయ ప్రహరీ గోడ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈపిఆర్ జుంకీలాల్ మాట్లాడారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాలకు నాలుగు సబ్ సెంటర్లు ఏడు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కొన్ని గ్రామపంచాయతీలో నేటి కూడా పనులు కొనసాగడం లేదన్నారు. పనులు కొనసాగినా నత్తనడకన నడుస్తున్నాయన్నారు. నాలుగు సబ్ సెంటర్లు ఒకటి స్లాబ్ వరకు మరొకటి బేస్ మెంటల్ వరకు పనులు కొనసాగుతున్నాయన్నారు. చేరిలా గ్రామంలో సబ్ సెంటర్ పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదన్నారు. మండల కేంద్రంలో ఇంకా స్థల పరిశీలన కొనసాగుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పక్క భవనాల నిర్మాణంలో కూడా ఏడు గ్రామపంచాయతీ భవనాల కొరకు నిధులు మంజూరైనప్పటికీ నాలుగు మాత్రమే వివిధ స్టేజిలో కొనసాగుతున్నాయన్నారు. మాసాపేట మండలం అచ్చంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ నిర్మించాలన్న స్థలం లేక నిర్మించడం లేదన్నారు. మరో రెండింటికి ఆయా గ్రామాల సర్పంచుల నుంచి సహకారం స్పందన లేకపోవడం వలన నిర్మాణాలు కొనసాగడం లేదన్నారు. బొమ్మారం శేరి రెడ్డి పల్లి సర్పంచ్ల సహకారం లేకపోవడం వలన నేటి వరకు కూడా పనులను ప్రారంభించుకోవడంలేదన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు సహకారంతో జీపి భవనాలు నిర్మించుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్నిటికి స్థలాలు లేక కొన్ని నిర్మాణ దశలోనే ఉండడం ప్రజలు పాలకుల నిర్లక్ష్యమా అధికారులు అలసత్వమా అంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు పక్క భవనాల నిర్మాణంలో అలసత్వం వీడి త్వరత గతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

రైతులకు రుణ మాఫీ, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని పెద్దతాండా, శేరిపల్లి గ్రామాలలో రైతులకు పంట రుణమాఫీ పథకం గురించి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి అవగాహన కల్పించారు. ఏప్రిల్ ఒకటో తారీకు 2014 సంవత్సరం నుంచి 11 వ తారీకు డిసెంబర్ 2018 సంవత్సరం మధ్య సమయంలో రైతులు కొత్తగా రుణాలు తీసుకున్న వారు, ఆ సమయంలో పంట రుణాలు రెన్యువల్ చేయించిన వారు ఈ పంట రుణ మాఫీకి అర్హులని తెలిపారు. ఇప్పటికే రుణమాఫీ అయిన రైతులు తమ గ్రామ పరిధిలో ఉన్న బ్యాంకులకు వెళ్లి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాని సూచించారు. లబ్దిదారులు బ్యాంకుకు వెళ్లే సమయంలో పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డు , బ్యాంక్ అకౌంట్ పాసు బుక్, లోన్ పాసు బుక్ తీసుకొని వెళ్ళాలని సూచించారు. సబ్సిడీపై ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రిప్ పరికరాలు ప్రభుత్వం తరపున అందిస్తున్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నుండి సబ్సిడీపై అందించ బడే ఆయిల్ పామ్ మొక్కలను పెంచాలని కోరారు. ఆసక్తి ఉన్న రైతులు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారినులు విజృంభన, దివ్య, సర్పంచ్‌లు చత్రియా నాయక్, చెప్యాల మల్లేశం , రైతు బంధు సమితి సభ్యులు జమాల్ పురి రమేష్, రైతులు భిక్యా నాయక్, బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ, విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

- ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

కులమతాలకతీతంగా చరిత్రకారులను స్మరిస్తూ వారి అడుగుజాడల్లో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, విగ్రహాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా రజక సంఘం సభ్యులకు ఎఫ్డిసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం లక్ష రూపాయలు విరాళాన్ని సోమవారం రజక సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా చరిత్ర కారులను స్మరిస్తూ వారి అడుగుజాడల్లో పయనిస్తూ ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి, రఘుపతి, నాయకులు కిష్టారెడ్డి, బజారు చక్రవర్తి, దామోదర్ రెడ్డి, వెంకట చారి, రజక సంగం నాయకులు బాయికడి నర్సింలు, సిద్దిరాములు, పలువురు పాల్గొన్నారు.

భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని పైతర గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణలో లక్ష్మీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గ్రామానికి చెందిన బోయిని మల్లేశం, ప్రవళిక దంపతులు సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడి ఆశిస్సులు అందరికి ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి ఏటా వినాయక ఉత్సవాలను సుఖ సంతోషాలతో నిర్వహించుకునే విధంగా వినాయకుని ఆశిస్సులు గ్రామస్తులందరికీ ఉండాలని కోరారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు గత పదిహేను రోజులుగా సమ్మె చేసున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో సోమవారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ వద్ద అంగన్వాడి టీచర్లు, ఆయాలు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, అంగన్వాడి టీచర్ హైడ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను ఎండగడతాం

- ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ మాదిగ



నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ విధానాలను ఎండగడతామని సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి బీజేపీ ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుంటామని భవిష్యత్ కార్యక్రమం సిద్ధం చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై కాలయాపన చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఇందుకోసం ఈ నెల 27న హైదరాబాదులో రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ, ప్రకాష్ మాదిగ, లింగం మాదిగ, కర్ణాకర్ మాదిగ, స్వామి మాదిగ, మల్లేశం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజారాజ్యమా పోలీస్ రాజ్యమా



నవతెలంగాణ-నంగునూరు

ఇది ప్రజారాజ్యమా పోలీస్ రాజ్యమా అంటూ బీఎస్పీ జిల్లా నాయకులు ఏటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చారు. ముందస్తుగా నంగునూరు మండలంలోని బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల ఇండ్లలోకి ప్రవేశించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ లక్షల మంది నిరుద్యోగుల పక్షాన, యావత్ తెలంగాణ ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ అన్నివేళలా నిలబడి పోరాడుతుందన్నారు. అరెస్టు చేసిన వారిలో బీఎస్పీ జిల్లా నాయకులు ముంద్రాతి లింగం పాలమాకుల సెక్టార్ ఉపాధ్యక్షులు చేర్యాల సాయి కుమార్, నర్మెట గ్రామ కన్వీనర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడు కిలోల హెర్నియా కొవ్వును తొలగించిన వైద్యులు

- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్





నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్ జరిగింది. ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండల మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన సాయి కొద్దిరోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ పలు ప్రైవేట్ హాస్పిటల్ లను సంప్రదించాడు.ఎంతకీ తగ్గకపోవడంతో 3 రోజుల క్రితం దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రికి వచ్చాడు. అన్ని పరీక్షలు నిర్వహించి హెర్నియాగా నిర్ధారించారు. సోమవారం డా.హేమ రాజ్ సింగ్ ఆధ్వర్యంలో 'ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్' ద్వారా ఆపరేషన్ చేసి మూడు కిలోల (హెర్నియా) కొవ్వును విజయవంతంగా తొలగించారు. .వైద్యులు సి.వివేక్,సోనికా రాజ్,భవాని పలువురు పాల్గొన్నారు.

నేడు రాంపూర్‌లో డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ



నవతెలంగాణ-తొగుట

ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. సోమవారం డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకపోవడంతో యువకులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు 14000 మంది దరఖాస్తులు స్వీకరించారు. మొదటి విడతలో తొగుట మండలంలోని 1071 మందికి లర్నింగ్ లైసెన్స్‌లు రావడం జరిగిందన్నారు. మండలంలోని రాంపూర్ క్షేత్రంలోని ఫంక్షన్ హాల్లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున లర్నింగ్ పొందే యువతీ, యువకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్, సోషల్ మీడియా బాధ్యులు హాజరు కావాలని కోరుతున్నామన్నారు.

జిల్లా కబడ్డీ పోటీలకు నవభారత్ విద్యార్థులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల స్థాయిలో ఇటీవల జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడ పోటీలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 17 హరీష్ శివప్రసాద్ మహిళా విభాగంలో ప్రీతిక, అండర్ 14 కబడ్డీ విభాగంలో లోహిత్, మహిళా విభాగంలో విద్య శ్రీ , సిరి చందన ఎంపికయ్యారు. జిల్లాస్థాయి కబడ్డీ క్రీడలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ వినీష్ కుమార్, పీటి వేల్పుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని సిరిసినగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్, ఎస్‌టియు మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్లేట్లను పంపిణీ చేశారు. తాళ్ల లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు తాళ్ల శ్రీనివాస్ సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను సోమవారం పంపిణీ చేశారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, ఎస్‌టీయు జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యాయులు విజయేందర్ రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి హరీష్ రావుకు ఇంటర్నే షనల్ ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారన్నారు. వారి సంక్షేమం కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్‌తో చర్చించి త్వరలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్ర శేఖర్, కోశాధికారి కొడిప్యాక నారాయణ, కటకం శ్రీనివాస్, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ, అయిత నాగరాజు, గోలి సంతోష్, సిద్ది బిక్షపతి, ఎన్ సీ సంతోష్, కైలాస ప్రభాకర్, అంతునూరి శివకుమార్, ఉత్తునూరి సంపత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



నవతెలంగాణ-మద్దూరు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీఎస్‌పీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు గుండె ఉదయ్ కుమార్, మద్దూరు మండల బీఎస్‌పి ఇంచార్జ్ కొంద్రు మల్లేశంలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు చలో జనగామ కలెక్టరేట్ ముట్టడికి తరలి వెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం వల్లనే గ్రూప్ వన్ పరీక్ష రద్దు అయిందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే కొత్త కమిషన్ నియమించి పరీక్షలను వెంటనే జరపాలని వారు డిమాండ్ చేశారు.

బట్టల వ్యాపారి అదృశ్యం



నవతెలంగాణ-దుబ్బాక

బట్టలు అమ్మేందుకు వెళ్లిన వ్యాపారి అదృశ్యమైన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఆదివారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన చీర్లంచ ప్రభాకర్ తండ్రి చంద్రయ్య (54) ఊరురా తిరుగుతూ బట్టలు అమ్ముతాడు. రోజూలాగే ఆదివారం ఉదయం 10:30 గంటలకు భార్య రాధతో బట్టలు అమ్మేందుకు వెళుతున్నానని చెప్పి బస్టాండ్ కు వెళ్ళాడు. రాత్రయినా ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో ప్రభాకర్ భార్య రాధ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు వెల్లడించారు.

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా
- అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ





నవతెలంగాణ-గజ్వేల్

అంగన్వాడి టీచర్లు, ఆయాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో, గడ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ వేతనం ఇస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ తప్పుడు ప్రకటనలు చేస్తూ అంగన్వాడీ టీచర్లు ఆయాలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాలు పర్మినెంట్ చేసి రూ.30 వేలకు పైగా జీతాలు అందజేస్తున్నాయని కర్ణాటక కేరళ పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలు రిటైర్మెంట్ బెనిఫిట్,గ్రాడ్యూటీ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ యాప్స్ ద్వారా పని ఒత్తిడి పెరిగిందని గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ టీచర్లు బీపీలు షుగర్ వచ్చి ఆరోగ్య సమస్యలు కంటి సమస్యలు తీవ్రమయాయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాల పైబడి అంగన్వాడి టీచర్లకు టీఏ, డీఏలు సెంటర్ల అద్దెలు ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు ఏరియల్‌తో సహా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గజ్వేల్ ప్రాజెక్టు నాయకులు విజయ, శోభ, స్వప్న ,అంజలి ,సమంత, రామలీల, మమత లక్ష్మీ, పాల్గొన్నారు.

దిగొచ్చిన గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ -ములుగు

నవతెలంగాణ దినపత్రిక లో ఈ నెల 14న విద్యాశాఖ "నిబంధనలు బేఖాతరు" అనే శీర్షికతో వచ్చిన కథనానికి మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి స్పందించారు. వెంటనే గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. తమ స్కూల్ రిజిస్ట్రేషన్‌లో ఉన్న విధంగా గోల్డ్ స్టోన్ హైస్కూల్‌గా మార్చాలని స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. తప్పు తెలుసుకున్న యాజమాన్యం గోల్ స్టోన్ అకాడమీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అనే పేరును మండల విద్యాధికారి ఆదేశాల మేరకు గోల్డ్ స్టోన్ హై స్కూల్‌గా మార్చామని స్కూల్ కరస్పాండెంట్ బల్వంత్ సింగ్ తెలిపారు. మంచి విద్య అందించడమే లక్ష్యంగా స్కూల్‌ను స్థాపించామని, మొదట్లో కొన్ని అవకతవకలు ఉన్న మాట వాస్తవమేనన్నారు. వాటిని సరిదిద్దుకుంటూ వెళ్తున్నామన్నారు . త్వరలోనే సీబీఎస్ఈ పర్మిషన్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలి

ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా వెళితే చర్యలు తప్పవని మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న, నిబంధనల ప్రకారం టీచర్లు లేకున్నా, స్కూల్ గ్రౌండ్ లేకున్నా తనిఖీలు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు చెల్లించని విద్యార్థులను పాఠశాల బయట నిల్చోబెట్టడం, పరీక్షలు రాయనీయకపోవడం, పనిష్మెంట్ లాంటివి ఇస్తున్నట్లు తమ దృష్టికి వస్తే అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని విద్యాధికారి తెలిపారు. ఏ పాఠశాలనైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే మండల విద్యాధికారికి ప్రత్యక్షంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు

పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ

- స్టేషన్‌లో సస్పెక్ట్, కేడి, డిసి, రౌడీ, షీట్స్‌పై సమీక్ష



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

శాంతి భద్రతల పరిరక్షణపై ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి, మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్, కేడీ, డిసి, రౌడీ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. తరచుగా సంబంధిత సీఐ, ఎస్ఐలు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. వారి ప్రవర్తన గురించి గ్రామంలో సమాచారం సేకరించాలని తెలిపారు. సత్ప్రవర్తనతో ఉండే వారి లిస్టు తయారు చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. ఏవైనా సీసీ కెమెరాలు పనిచేయకపోతే సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని అధికారులకు సూచించారు. ఏ రకమైన కేసులు నమోదయితున్నాయని అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ కావాలన్నారు. సరైన సమయంలో అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించాలని తెలిపారు. కేసుల ఛేదనలో టెక్నాలజీ బాగా ఉపయోగించాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సీఐ, ఎస్ఐ, సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. రాబోవు ఎన్నికల సందర్భంగా తరచూ గ్రామాలను పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ జాన్ రెడ్డి, అడిషనల్ సీఐ రంగకృష్ణ, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేల్పుల ప్రసన్న కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీహార్‌లో ఈ నెల 28 నుండి అక్టోబర్ 1తేదీ వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేల్పుల ప్రసన్న కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం హుస్నాబాద్‌లో ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేల్పుల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలని కోరారు. దేశ విద్య భవిష్యత్తు ప్రపంచ బ్యాంకు రిలయన్స్ అదాని అంబానీ లాంటి ఒప్పందాల్లో వారి కనుసన్నల్లో నడుస్తుందన్నారు. విద్యార్థులను సామ్రాజ్యవాదులకు బానిసలుగా తయారు చేస్తున్నారన్నారు. భారత దేశ విద్య వ్యవస్థకు చికిత్స చేసి దిశ నిర్దేశం చేయడానికి సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ ఒకటో వరకు బీహార్ రాష్ట్రంలోని బెగుసరై లో 30వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, ప్రవీణ్, శేఖర్, ప్రణీత ,శ్రీజ, జ్యోతి తదితరులు ఉన్నారు.

40 శాతం రైతులకు పంట రుణాలు జమ



నవతెలంగాణ-నంగునూరు

ఇప్పటివరకు 40 శాతం రైతులకు బ్యాంకు ఖాతాలలో పంట రుణాలు జమ చేయడం జరిగిందని లీడ్ బ్యాంక్ డిస్టిక్ మేనేజర్ సత్యజిత్ పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పాలమాకుల రైతు వేదికలో కెనరా బ్యాంకు సంబంధించిన పంట రుణాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో రైతుల నుంచి వచ్చిన సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11.12.2018 తేదీ లోపు ఎవరైతే పంట రుణాలు తీసుకున్నారో వారు పంట రుణాలకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, పాలమాకుల సొసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వంగ కుమార్, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు ఏల్పుల ఐలయ్య ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ రైతు బంధు అధ్యక్షులు, గ్రామ రైతులు, వ్యవసాయ అధికారి గీత, విస్తరణ అధికారులు అశోక్, ప్రేమ్ సాగర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేలు చెల్లించాలి

- హెల్త్ కార్డులు,ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి
- దుబ్బాకలో మొదలైన ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-దుబ్బాక

ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనంగా చెల్లించాలని, అలాగే వీరికి హెల్త్ కార్డులు, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు సోమవారం సమ్మెను చేపట్టారు. ఈ సమ్మెకు ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సిద్దిపేట జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్ మద్దతు తెలిపి, మాట్లాడారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో గత 32 ఏళ్ళుగా 28 వేల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని, వీరంతా బడుగు,బలహీన వర్గాలకు చెందిన మహిళలని తెలిపారు. ప్రారంభం నుంచి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు కూడా పొంది, రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, నేర్చుకోవడం జరిగిందని వివరించారు. బీపీ,షుగర్, థైరాయిడ్ ఇలా అన్ని రకాల జబ్బులను గుర్తిస్తూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న అన్ని రకాల మందులను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అవార్డులను కూడా ప్రకటించిందని కొనియాడారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల పిక్స్‌డ్ వేతనం రూ.18 వేలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశల సమస్యల్ని పరిష్కరించాలని లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి శ్యామల, భాగ్యలక్ష్మి, వసుంధర, శారద, సంతోష, శోభ, అనిత, లత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో అంతా అసంపూర్తి పనులే

- కాంగ్రెస్ హయాంలోనే గజ్వేల్ అభివృద్ధి
- మాజీ మంత్రి షబ్బీర్ అలీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఒక్క కిలోమీటర్ రోడ్డు పనులు ఏడు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాలేదని, ముఖ్యమంత్రి ఏమి పని చేస్తున్నారని మాజీ మంత్రి షబ్బీర్ అలీ ప్రశ్నించారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. గజ్వేల్ పట్టణంలో కోట మైసమ్మ రోడ్డు ఒకటే కిలోమీటర్ ఉందని ఇది కూడా ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న పూర్తి చేయలేదని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పది సంవత్సరాలుగా రేకుల షెడ్డులో బస్టాండ్ ఉందని ముఖ్యమంత్రికి సిగ్గుచేటన్నారు. గజ్వేల్‌లో చూస్తే రింగ్ రోడ్డు ఏడు సంవత్సరాలు అవుతుందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన విమర్శించారు. పేదల వద్ద భూములు తీసుకొని ప్రభుత్వం వ్యాపారం చేస్తుందన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న రేకుల బస్టాండ్ సిఎం కేసీఆర్, హరీష్ రావులకు డల్లాస్, న్యూ యార్క్,లండన్‌లోని బస్టాండ్ లాగా కనిపిస్తుందేమో కాని, తమకు మాత్రం రేకుల బస్టాండ్ లాగా కనిపిస్తుందన్నారు. గజ్వేల్ లో అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరిగిందే తప్ప కేసీఆర్ చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్ , ఔటర్ రింగురోడ్డు,వర్గల్ మండలం నాచారం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన అనతరం వర్గల్ మండలం అవుసులోని పల్లి గ్రామంలో భూమి కోల్పోయిన రైతులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డితో కలిసి పరామర్శించారు. గజ్వేల్ పట్టణంలో ఏ రోడ్డు కూడా పూర్తి చేయలేదని దీనికి ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకుంటున్నారు. కామారెడ్డి కొచ్చి ఏమి ఒరగబెడతారని గజ్వేల్‌లో పది సంవత్సరాలుగా ఏమి చేశారన్నారు. గజ్వేల్‌ను దేశంలోనే ఓ రోల్ మోడల్‌గా అభివృద్ధి చేసినామని, ఇక కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని ప్రకటించడంతో గజ్వేల్ అభివృద్ధి ఎలా ఉందో చూడటానికి తన నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించడానికి వచ్చామన్నారు. అనంతరం వర్గల్ మండలం అవుసులోని పల్లి గ్రామంలో భూములను కోల్పోయిన రైతులను షబ్బీర్ అలీ నర్సారెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ అలీతో పాటు కామారెడ్డి నాయకులు, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

మహోన్నతుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

జనసంఘ్ నేత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహోన్నత దేశభక్తుడని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులతో కలిసి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ నాయకులు, పేదల గురించి ఆలోచించే గొప్ప వ్యక్తి దీన్ దయాల్ అని కొనియాడారు. ప్రతినిత్యం దేశం కోసం దేశం యొక్క అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడుత మల్లేశం యాదవ్, విభీషణ్ రెడ్డి, గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, కృష్ణ, యాదన్ రావు, భోగి శ్రీనివాస్, కిరణ్, కనకరాజు, ఎల్లం, రాజు, జనార్దన్ రెడ్డి, వేణు, ఇమ్రాన్, ఎల్లయ్య పాల్గొన్నారు.

మత్స్య సంక్షేమానికి పెద్దపీట



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రభుత్వం మత్స్య సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నంగునూరులోని మైసమ్మ చెరువులో జిల్లా మత్స్య సంక్షేమ అధికారి మల్లేశంతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిరాదరణకు గురైన మత్స్యకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటూ కులవృత్తులకు పెద్దపీట వేస్తుందన్నారు. ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ మత్స్యకారుల సంపద పెరిగేలా కృషి చేస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి సభ్యత్వం అందజేసి గుర్తింపు కార్డులు కూడా ఇస్తుందన్నారు. నంగునూరు మండలంలోని 34 ట్యాంకులు, చెరువుల్లో 13 లక్షల 36 వేల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, నల్ల పోచమ్మ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి. రహీం, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వుల్లి మల్లయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు గౌరబోయిన స్వామి, కొండిల్ల రాజు,భీమరి కనకరాజు, సాయిలు, సాంబయ్య, ప్రశాంత్ కుమార్, యాదగిరి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ లేవు



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేవని బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేషంలు అన్నారు, ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో లద్నూరు గాగిల్లాపూర్ గ్రామాలకు చెందిన రాజుకు రూ.32000, మల్లేశంకు రూ.18,000లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడా లేవని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు ఎక్కడ లేవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, సర్పంచులు జీడికంటి సుదర్శన్, సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య, ఉపసర్పంచ్ బెడద కుమారస్వామి, మేక మాధవి గోపాల్, నాయకులు బూరుగు నర్సింలు, నీల బాలకృష్ణ, సోమయ్య, కనకరాజు, మహేష్, పుప్పాల కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కేర్ టేకర్ పోస్ట్‌కు ఇంటర్వ్యూ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికన కేర్ టేకర్ పోస్టుకు సోమవారం ఎంఈఓ కార్యాలయంలో త్రీ మెన్ (ఎంఈఓ ఎంపీడీవో తహసీల్దార్) కమిటీ ఇంటర్వ్యూ చేసింది. ఒకే ఒక్క కేర్ టేకర్ పోస్ట్‌కు 49 దరఖాస్తులు రాగా 17 మంది మాత్రమే హాజరయ్యారు.

నూతన ప్రధానోపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-మర్కుక్
మండల కేంద్రమైన మర్కుక్ కాంప్లెక్స్ నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశంను సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ , గ్రామ యువకులు శ్రీనివాస్ రెడ్డి, రాజు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మాట్లాడుతూ పదో తరగతి చదివే విద్యార్థులు పరీక్షలో 10 జీపీఏ సాధించి,100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరహరి ప్రసాద్, వందన, పద్మా రెడ్డి, నాగేశ్వరరావు విద్యాధర్ రెడ్డి, శ్రీనివాసరావు, రమణారావు, లావణ్య, రమాకాంత్ రావు, సిద్దయ్య, వెంకటేశ్వర్లు, సంతోష, భ్రమరాంబ, పీఈటి రజనీ, తదితరులున్నారు.

టీఎస్పీఎస్సీని రద్దు చేయాలని కలెక్టరేట్ ముట్టడి



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్
అవినీతి మయమైన టీఎస్‌పిఎస్‌సి బోర్డును పూర్తిగా రద్దు చేయాలని బీఎస్పీ కార్యకర్తలు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు వుల్లూరూ ఉమేశ్, జిల్లా కార్యదర్శిలు కొండనోళ్ల నరేష్,కెతోజి వినోద్ చారి,దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు జింక సంజీవ్, సిద్దిపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు పంగ బాబు, ప్రధాన కార్యదర్శి ఇర్ల మల్లేష్ ముదిరాజ్, గజ్వేల్ నియోజకవర్గ కోశాధికారి మొండి కర్ణాకర్, కనకప్రసాద్,కర్ణాకర్,రవి, శంకర్ ,వంశి పలువురుగార్లు పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సిద్దిపేట జిల్లా కేంద్రంలో మానవహారం







నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్
అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీజేఆర్ చౌరస్తాలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కి పది లక్షలు ఆయాకు ఐదు లక్షలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం, తదితర డిమాండ్లు పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకరులు పాల్గొని మాట్లాడారు.. ఈ మానవహార కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు కళావతి, అరుణ, అంజమ్మ రాజవ్వ, సరళ, కమలతదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట
అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు వసంత డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె 15వ రోజుకు చేరుకున్న సందర్భంగా మనవహారంగా నిలబడి నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోలుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ,పీఎఫ్ అందించాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాలలో ఉన్నట్లు కనీస వేతనం అమలు చేయాలన్నారు. మాకు న్యాయం చేసేవరకు సమ్మె విరమించి ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి, అనిత, జ్యోతి, వీణ, శ్యామల,శోభ,దేవమ్మ, భాగ్య,రేఖ,రేణుక, రాణమ్మ,రాణి,మర్యా,రాణి,స్వప్న,విజయ,రజిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక
దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట గత కొద్ది రోజులుగా చేస్తున్న అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి మద్దతు తెలిపారు. వారికున్న సమస్యలను, న్యాయపరమైన డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆరోగ్య సేవల కోసమే నియమించిన అంగన్వాడీ ఉద్యోగులచే ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పనులను చేయించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు, కనీస వేతనం ,ఆరోగ్య భద్రత, ప్రభుత్వ ఉద్యోగుల వలే ఇతర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎక్కడికక్కడ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులు నక్క బాల వెంకన్న,చందిరి సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,బాల్ రెడ్డి,శ్రీను,బి.బాబు,పలువురు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

- పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్
తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో సమ్మె ప్రారంభించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాల మైదాన ప్రాంతంలో గత 18 నుంచి రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారన్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు. ఈ సమ్మెలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సిహెచ్ నీరజ,విజయలక్ష్మి, సుగుణ, పద్మ, విజయ, యాదమ్మ, సులోచన, సంతోష, భార్గవి, కనకలక్ష్మి లలిత కవిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట
ఆశాలకు పీక్స్ డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిటర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు,ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం,ఉద్యోగ భద్రత కల్పించి,హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మ, రాజకల, సునంద, శారదా, భాగ్యలక్ష్మి వినోద, యాదమ్మ,బాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువును సందర్శించిన ఏసీపి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్‌లో వినాయక నిమజ్జనం కోసం ఎల్లమ్మ ఎల్లమ్మ చెరువు వద్ద సోమవారం హుస్నాబాద్ ఏసీపి సతీష్, వివిధ అధికారులతో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణం నుంచి ఎల్లమ్మ టెంపుల్‌కు వచ్చే రోడ్ యొక్క రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ గేట్స్, లైటింగ్ , క్రేన్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈనెల 27న పెద్ద ఎత్తున నిమజ్జనం కార్యక్రమం ఉన్నందున వినాయక మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు సలహాలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం కార్యక్రమం ముగించుకోవాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే రూట్లో వాహనాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిమజ్జనం జరుగు ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్, ఎస్సై మహేష్ ,మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, మున్సిపల్ ఏఈ సాయి ప్రణీత్, ఎలక్ట్రిసిటీ ఎడి శ్రీనివాస్, ఎలెక్ట్రిసిటీ ఏఈ శశిధర్ రెడ్డి , ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సడక్ బందును జయప్రదం చేయాలి

- జేపీసీ మండల కో కన్వీనర్ కొంగరి వెంకటమావో



నవతెలంగాణ-చేర్యాల
చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29 శుక్రవారం ముస్త్యాల గ్రామంలో జరిగే సడక్ బందును విజయవంతం చేయాలని జేపీసీ మండల కో కన్వీనర్ కొంగరి వెంకట్ మావో పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ ముస్త్యాల గ్రామ ప్రధాన రహదారిపై జరిగే సడక్ బంద్ జయప్రదానికై చుంచనకోట గ్రామస్తులు అందరూ పాల్గొనాలని కోరారు. డివిజన్ ప్రకటించేంతవరకు ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుంచనకోట గ్రామ ప్రజాప్రతినిధులు, మేధావులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, రైతులు, కార్మికులు, వృత్తిదారులు వివిధ వర్గాల ప్రజలంతా ఈ సడక్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుంచనకోట జేపీసీ చైర్మన్ పాకాల బిక్షపతి, గొర్రె శ్రీనివాస్ ,పోన్నమైన బిక్షపతి , పండుగ యాదగిరి, బొడిగం నర్సిరెడ్డి, భీమరాజు, ముస్కూరి లక్ష్మీనారాయణ, వడ్లకొండ వెంకటేశం, చిట్యాల అంజయ్య, భావనపల్లి మల్లయ్య శీర్లా బాలయ్య, గుడ్ల కిష్టయ్య, ఎండి. బాబు పాల్గొన్నారు.

రిలే నిరాహారదీక్షలకు జర్నలిస్టుల మద్దతు



నవతెలంగాణ-చేర్యాల
చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరుతూ జేపీసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో జర్నలిస్టులు కూర్చొని మద్దతు తెలిపారు. రిలే నిరాహారదీక్షలు సోమవారం 15వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు రాష్ట్ర సాధన కోసం పోరాడిన జర్నలిస్టుల పాత్ర కీలకమని, నేడు రెవెన్యూ డివిజన్ దీక్షకు మద్దతు తెలుపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ దీక్షలకు జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, జేపీసీ కో చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, జేపీసీ నాయకులు మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తడక లింగం, బొమ్మ గోని అంజయ్య గౌడ్, కొంగరి వెంకట్ మావో, మిట్టపల్లి నారాయణరెడ్డి, చంద శ్రీకాంత్, పోతుగంటి ప్రసాద్, దాసరి శ్రీకాంత్, ఒగ్గు మల్లేశం, బండకింది అరుణ్ కుమార్, కొట్టే చంద్రమౌళి, పర్వతం చంద్రయ్య పాల్గొన్నారు.

శేరిపల్లి గ్రామంలో నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు





నవతెలంగాణ - నార్సింగి
మండల పరిధిలోని శేరిపల్లి గ్రామవాసి కీశే మంచికట్ల కిష్టయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మంచికట్ల శ్రీనివాస్ రూ.5 లక్షల వ్యయంతో శేరిపల్లి గ్రామంలో నీటి శుద్ధి యంత్రాన్ని అమర్చారు. సోమవారం ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని గ్రామ సర్పంచ్ చెప్యాళ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ త్రాగు నీరు కొరకు యంత్రాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామస్థుల తరపున మంచికట్ల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని మంచికట్ల శ్రీనివాస్‌ను సంప్రదించగా రూ.5 లక్షలు వెచ్చించి ఆ సమస్యను తీర్చారని కొనియాడారు. గ్రామ ప్రజలు నీరు వృధా కాకుండా వాడుకోవాలన్నారు. అనంతరం మంచికట్ల కుటుంబ సభ్యులకు గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి రమేష్, ఎంపీటీసీ సంతోష స్వామి, వార్డు సభ్యులు స్వామి గౌడ్, నరసింహులు గౌడ్, శ్రీనివాస్, నాగరాజ్, సత్యనారాయణ, మంచికట్ల కుటుంబ సభ్యులు సుశీల, శ్రీనివాస్, శ్రీదేవి, శ్రీనిధి, వినోద చంద్రయ్య, సంతోష్, గ్రామస్తులు అరుణ్ యాదవ్, నరసింలు, గోవర్ధన్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసిస్టు డే వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్
వరల్డ్ ఫార్మసిస్ట్‌డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ దవాఖానలో సీనియర్ ఫార్మసిస్టులు పాషికంటి నర్సింలు, ఆదిమూలం నారాయణ, గుడాల నాగేష్‌కు శాలువాతో సత్కరించి ఫార్మసిస్టు డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఫార్మసిస్టులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ రాంపనిధర్ రావు,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మతీన్,లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ,లయన్ నాగేందర్, దొంతుల సత్యనారాయణ,విరూపాక్ష అజయ్,హైదర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది



నవతెలంగాణ-మర్కుక్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో సర్పంచ్ మాదరి గాయిత్రి బాలనర్సయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు బెండ మధులు హజరై గణనాథున్ని దర్శించుకొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పత్తి అంజనేయులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మహేష్,నాయకులు సాయికుమార్ గౌడ్,మేర కృష్ణ,హన్మంతరెడ్డి,వెంకటేష్, బాలచంద్రం,బిసంగం నర్సింలు, బిక్షపతి, లతీఫ్,పాములపర్తి కర్ణాకర్,బూకల మల్లేశం, శివాజీ యూత్ సభ్యులు భాను చందర్, ప్రసాద్,కర్ణాకర్, బాబు, గణేష్, సాయి, బాను, తదితరులున్నారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



నవతెలంగాణ-గజ్వేల్
పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దేశానికిచేసిన సేవలను గుర్తుచేసుకుని వారి ఆశయాలు నెరవేరాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఏళ్ల రాంరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్, గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారు మహేష్, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు వుప్పాల మధు సుదన్, జగదేవుపూర్ మండల అధ్యక్షులు కోదండం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సిల్వేర్ జనార్దన్, పెండ్యాల శ్రీనివాస్, వంజరి రాజు, పంజాల వెంకటేష్ గౌడ్, మార్కంటి ఎగొండ అనందసాయి గౌడ్, పంజా బాలయ్య నర్సింహ చారి, ఢిల్లీ ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎంపీపీ దాసరి అమరావతి శ్యామ్ మనోహర్



నవతెలంగాణ-గజ్వేల్
కులవృత్తులకు బీఆంఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యాం మహెూర్, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండ మధులు అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో గౌడ కులస్తులకు కమ్యూనిటీ భవన్ నిర్మాణనికి రూ.20 లక్షలు మంజూరైన సందర్భంగా గౌడ సోదరులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి అండగా ఉంటూ వారిని ప్రోత్సాహకాలు అందచేయడం జరుగుతుందన్నారు. మన గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసుకుంటున్నామని, సీఎం కేసీఆర్ కృషితో గ్రామం ఎన్నో ఏండ్లకు అభివృద్ధిలో ముందుకు వెళ్లిందన్నారు. గౌడ నిధులు మంజూరూ చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాటికొండ మధుసూదన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, వార్డు మెంబర్లు బి యాదగిరి, ఎండీ షాదుల్, టీ జేపాల్ రెడ్డి, పి ప్రభాకర్, ఎన్ కరుణాకర్, ఏ స్వామి తదితరులున్నారు.

రుద్రాక్ష మేళాను ప్రారంభించిన జెడ్పీ చైర్మెన్



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్
సిద్దిపేటలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ పైన సుశీల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రుద్రాక్ష మేళను జడ్పీ చైర్మన్ రోజా శర్మ సోమవారం ప్రారంభించారు. సిద్దిపేటలో మొట్టమొదటిసారిగా పవిత్రమైన రుద్రాక్ష మేళను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నిర్వాహకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జాతకాలపై, పేర్లపై రుద్రాక్షలు ఇవ్వడం జరుగుతుందని వాటిని ధరించడం వలన అనేక సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. మార్కెట్ లో ఎక్కడపడితే అక్కడ దొరికే రుద్రాక్షలు లాగా కాకుండా ఒరిజినల్‌గా అతి పవిత్రంగా ఉండే రుద్రాక్షలతో మేళ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులపాటు మేళా ఉంటుందని ఈ లోపే అవసరం ఉన్నవారు వచ్చి తీసుకోవాలని దుర్గాప్రసాద్ గురూజీ తెలిపారు. అనంతరం నిర్వాహకులు జెడ్పీ చైర్మెన్‌ను సన్మానించి రుద్రాక్షల గురించి వివరించారు.

అభయహస్తం ఆరు గ్యారెంటీ కార్డులు గడపగడపకు



నవతెలంగాణ-మర్కుక్
తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ నేతృత్వంలో అభయహస్తం పేరుతో ప్రకటించిన ఆరు గ్యారెంటీ గ్యారెంటీ కార్డులను మర్కుక్ మండలంలోని ప్రతి గ్రామానికి డిసిసి జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే టి.నర్సారెడ్డి పాదయాత్రతో గడపగడపకు తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ గ్యారెంటీ కార్డులతో బీఆర్ఎస్, బిజెపి పార్టీల అడ్రస్ గల్లంతేనన్నారు.మహాలక్ష్మీ పథకం కింద కుటుంబంలో మహిళకు నెలకు రూ.2500ల నగదు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి , వరి పంటకు క్వింటాలుకు రూ. 500 రూపాయల బోనస్, వ్యవసాయ కూలీలకు రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. గృహ జ్యోతి పథకం కింద గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామన్నారు.ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం,యువ వికాస పథకం కింద విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు అందజేస్తామన్నారు.చేయూత పెన్షన్, ఆసరా పెన్షన్ రూ. 4వేలకు పెంచుతామన్నారు.

కొమురవెల్లి మల్లన్నకు బంగారు పుస్తెలు కానుక



నవతెలంగాణ-కొమురవెల్లి
శ్రీమల్లికార్జునస్వామి దేవాలయానికి హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన దాత గుణపటి విష్ణురెడ్డి -మౌలిక దంపతులు 56 గ్రాముల బంగారు పూస్తేలు వెండి మట్టేలు కానుకను విరాళంగా అందజేశారు. సోమవారం దాత గుణపటి విష్ణురెడ్డి దంపతులు కొమురవెల్లి ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ సమక్షంలో ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాత సుమారు 56 గ్రాముల బంగారు పుస్తెలు, వెండి మట్టెలుతో పాటు అమ్మవార్లకు స్వామికి నూతన వస్త్రములు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఇవో వైరాగ్యం అంజయ్య, నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పదోన్నతి సాధిచడం పట్ల హర్షం



నవతెలంగాణ-కోహెడ
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎండీ మహమూద్ ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందడం పట్ల సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ క్రీడలకు సివి రామన్ విద్యార్థులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
67 జాతీయస్థాయి పాఠశాలల క్రీడలలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే ఎస్‌జిఎఫ్ క్రీడలకు హుస్నాబాద్ పట్టణంలోని సార్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ క్రీడలకు ఎంపిక కావడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. వాలీబాల్ క్రీడలలో హర్షవర్ ధన్ త్రిష్ సతీష్ రిషేంద్ర , ఆకాష్ రక్షిత కార్తిక . కబడ్డీ విభాగంలో హర్షిత, సాహితి ,వెన్నెల, రామ్ చరణ్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి తెలిపారు.

గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



నవ తెలంగాణ - నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంఘసాని నర్సింగ్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు గాలి అనిల్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, రుస్తింపేట సర్పంచ్ భాస్కర్ రాజు, గణేష్ మండప నిర్వాహకులు ప్రేమ్ కుమార్, శివాలయ దేవాలయ పూజారి వీరప్ప స్వామి, తదితరులు ఉన్నారు.

అలయన్స్ ఆధ్వర్యంలోపలు సేవా కార్యక్రమాలు



నవ తెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమ వనజ పుట్టినరోజు పురస్కరించుకొని శ్రీ నిలయం ఓల్డ్ ఏజ్ హెూం లో వృద్ధులకు అల్పాహారం, విందు, నిరుపేద రాజుకు బియ్యము బస్తా అందజేత, పదిమంది పేద మహిళల వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బొజ్జ మధుసూదన్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మారాములు , వైకుంఠం, అంజయ్య , పూర్వ గవర్నర్లు అంతయ్య , రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లిలో రూ.50 లక్షలతో నిర్మించనున్న బీరప్ప దేవాలయ పునర్నిర్మాణానికి ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. గ్రామంలోని బీరప్ప దేవాలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కురుమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావును కోరగా రూ.50 లక్షలు మంజూరు చేశారు. పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రతాపరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల శ్రేయస్సు కోసం అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, కుకునూరు పల్లి మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ యాదవ్, బీసీ జిల్లా అధ్యక్షులు అయిలయ్య, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాగల దుర్గయ్య, కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ ఐలం యాదవ్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ సద్గుణ, చిన్న కిష్టాపూర్ సర్పంచ్ కనుకయ్య బీరప్ప కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా యజ్ఞహెూమం.



నవతెలంగాణ-తొగుట

గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా యజ్ఞహెూమం నిర్వహించారు. సోమవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో గణేశుని నవరాత్రోత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా యజ్ఞ హెూమం నిర్వహించారు. 20 మంది దంపతులు యజ్ఞహెూమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పిట్ల వెంకట్, బాలేష్, కుమార్,రాము, మహిపాల్, బాలరాజు, స్వామి, రమేష్, లక్ష్మణ్ తతితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే పీహెచ్సీల అభివృద్ధి



ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పీహెచ్సీలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండలం రామక్కపేట పీహెచ్సీలో ఎంపీపీ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు, వివిధ పరికరాల కొనుగోలుకు 75 వేల రూపాయల నిధుల మంజూరుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు విజృంభిస్తున్న ఈ పరిస్థితుల్లో ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను మరింతగా మెరుగుపరచాలని సూచించారు. రోగాల బారిన ప్రజలు పడకుండా ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీహెచ్సీలలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం అప్రమత్తంగా ఉండాలని, రోగులకు నిరంతరంగా సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యుడు కడతల రవీందర్ రెడ్డి, ఆసుపత్రి వైద్యురాలు హిమబిందు, రామక్కపేట గ్రామ సర్పంచ్ చింతల పద్మ, ఎంపీటీసీ స%శీ%గేపు శోభ, గంభీర్పూర్ సర్పంచ్ కరికే భాస్కర్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో అన్నదానం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలో వివిధ గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నంగునూరులో శ్రీరామ చైతన్య, వివేకానంద యూత్ తదితరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వినాయక నవరాత్రోత్సవంలో అన్నదానానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాలనీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -దుబ్బాక

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమ వారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 19 వ వార్డులో నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు.ప్రసాద ఎం.వాసవి సందీప్ లను అభినందించారు.పలు వార్డుల్లోని వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు



ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుబ్బాక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెక్కపల్లి రాజమల్లు ఎమ్మెల్యే రఘునందన్ రావు కు శాలువా కప్పి సన్మానించారు.18 వ వార్డులోని హనుమాన్ దేవాలయం వద్ద గల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి పాల్గొన్నారు.పురపాలిక పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భజరంగ్ యూత్



నవతెలంగాణ-నార్సింగి

పట్టణ కేంద్రంలో 2009 లో 16 సభ్యులతో స్థాపించబడిన భజరంగ్ యూత్ నేడు 53 మంది సభ్యులతో నార్సింగిలోనే అతి పెద్ద యూత్‌గా విరాజిల్లుతుంది. వినాయక ఉత్సవాల కొరకు చందాలు చేసి ఉత్సవాలకు పోగా మిగిలిన నిధులతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుంది. యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ లోని 25 సభ్యులు వీరి సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై భజరంగ్ యూత్‌లో చేరారు. 2015 లో 41 మంది సభ్యులతో ప్రతి ఏడు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా నార్సింగిలో జరిగే మల్లన్న జాతరలో భక్తులకు ఉచితంగా త్రాగు నీరు పంపిణీ చేస్తున్నామని భజరంగ్ యూత్ సభ్యులు తెలిపారు. 2020లో గ్రామంలోని 5వ వార్డులో గల హనుమాన్ దేవాలయానికి రంగులు వేయించారు. వీరి కార్య కలాపాలకు ఆకర్షితులై సరస్వతి యూత్ నుంచి 12మంది సభ్యులు భజరంగ్ యూత్ లో చేరారు. వీరి చేరికతో మొత్తం 53 సభ్యులతో నార్సింగి లోనే అతి పెద్ద యూత్ గా ఏర్పడింది. అతి పెద్ద యూత్ గా ఎదిగిన వారు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేయడం ప్రారంభించారు. 2021 లో మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్లు పంచారు. మండల కేంద్రం లో ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు లో ఈ యూత్ వాళ్ళ శ్రమ కూడా తోడయ్యింది. కళాశాలలో సెంటర్ ఏర్పాటు అనంతరం 2023 లో 168 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, ప్రశ్నా పత్రాలు భద్రపరి చేందుకు 15 బాక్సులను అందజేశారు. ఈ మధ్యకాలంలో అందరి మన్ననలు పొందిన బలగం చలన చిత్రాన్ని భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. వసూలు చేసిన ప్రజా సొమ్ము (చందా లతో) దుబారా ఖర్చులు చేయకుండా, భద్రంగా ఉంచి సమాజ సేవలో ఖర్చు చేయడం పట్ల నార్సింగి ప్రజల మన్ననలు పొందుతున్నారు. మిగతా యూత్ అసోసియేషన్ వాళ్ళు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని కార్యకలాపాలు సాగించాలని, భజరంగ్ యూత్ ఇకముందు ఇలాగే అనేకానేక సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలు దీవిస్తున్నారు.

కాంగ్రెస్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్ : దౌర్భాగ్య కాంగ్రెస్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఐదు కోట్లతో నిర్మాణం చేపడుతున్న మెడల్ బస్టాండ్ పనులను వారు పరిశీలించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంకుమార్ రెడ్డి, షబ్బీర్ అలీ ఇరువురు నాయకులకు అభివృద్ధి అంటే ఏమిటో తెలియదని ఆయన విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు గజ్వేల్ అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కామారెడ్డిలో ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్నారనే భయంతో షబ్బీర్ అలీ వెన్నులో భయం పుట్టిందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిలర్‌లు రజిత, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, బాలేష్, ఉప్పల మెట్టయ్య, సమీర్, మామిడి విద్యారాన్ని శ్రీధర్, మరికంటి వరలక్ష్మి కనకయ్య, కూరాకుల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఉమర్, పార్టీ నాయకులు రమేష్ గౌడ్, నవాజ్ మేరా, వినయ్ రెడ్డి, హైమద్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మాదిగలపై చిన్న చూపు తగదు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో పార్టీలు వేరైనా మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫలం కావడం సిగ్గు చేటని దుబ్బాక మాదిగల రాజకీయ చైతన్య వేదిక కో కన్వీనర్ దండోరా శివరాజ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల ఉద్యమం న్యాయ సమ్మతమైందని ఎస్సీ వర్గీకరణలో ఏ బి సి డి లు జరుగుతూనే మాదిగలస భవిష్యత్తు ఆధారపడి ఉన్నదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటులో చట్టబద్ధత కలగకుండా మద్దతు ఇవ్వకుండా మాదిగలకు అన్ని రంగాలలో అన్యాయమే చేస్తున్నారన్నారు. మాదిగ జాతి బిడ్డలు సెప్టెంబర్ 30న హలో మాదిగ చలో బొంపల్లి మాదిగల భవిష్యత్తు కార్యచరణ రూపొందిద్దామన్నారు. అన్ని పార్టీలలో ఉన్న మాదిగల ఐక్యత చాటుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బాలిగారి కృష్, జంగపల్లి సాయిలు దుర్గని నర్సింలు ఇమ్మానియాల్ గుండారం ఎల్లం ఇస్తారి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎఫ్‌డీసీ చైర్మెన్



నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మనోహరాబాద్ మండలం రంగయ్య పల్లిలో చెరువులో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన నలుగురి కుటుంబాన్ని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఇలాంటి సంఘటన జరగటం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. దయచేసి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు కుంటలు చెక్ డ్యామ్ లు నిండుకుండలా ఉన్నాయన్నారు. కాబట్టి ప్రజలందరూ తమ పిల్లల పట్ల తమ కుటుంబ సభ్యులు చెరువులు చూడడానికి చెక్ డ్యామ్ చూడటానికి వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమన్నారు మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామన్నారు,

వినాయకునికి పూజలు



నవతెలంగాణ ములుగు

వినాయకునికి ఘనంగా ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దేవుడు ఆశీర్వాదం అనుగ్రహించాడని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో కొమురయ్య యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ లో చోటు




నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలలో సిద్దిపేట జిల్లాకు చెందిన అధ్యక్ష కార్యదర్శులకు సముచిత స్థానం లభించింది. హైదరాబాదులోని నాగారం లో సోమవారం జరిగిన సైకిలింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బండారుపల్లి శ్రీనివాసులు, కోశాధికారిగా జంగపల్లి వెంకటనరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు పాల సాయిరాం , సిద్ధిపేట జిల్లా క్రీడల యువజన అభివృద్ధి అధికారి నాగేందర్, క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, సైక్లింగ్ సంఘం బాధ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
మంగళవారం | 26 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్ఎస్ బొల్లారం మున్సిపాల్టీ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి సోమ వారం ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 63 అడుగుల ఎత్తైన శ్రీ దశ మహా విద్యా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో అన్ని పండుగలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మున్సిపల్ యువత నాయకులు రవితేజ, సాయి, పృథ్వీ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో విద్యార్థులకు షూలు పంపిణీ



నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన గూడెం రాంరెడ్డి, బండారి అడివయ్యా, మన్నె శ్రీనివాస్‌లు సోమవారం షూలు అందజేశారు. భారత్ డైనమిక్‌లో ఉద్యోగాలు చేస్తున్న వారు.. గ్రామానికి తమవంతుగా సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మొత్తంగా 65 మంది విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో షూస్ అందజేశారు. ముున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. కాగా గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కిషన్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శివశంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రూ.6.56 లక్షలు పలికిన గణేశుడి లడ్డు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు మండల పరిధిలోని ఐనోల్ గ్రామంలోని మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం సాయంత్రం గణేష్ మండపం వద్ద జరిగిన లడ్డు ప్రసాదం పాట పోటాపోటీగా సాగింది. ఈ వేలంలో అదే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, ప్రసన్న రూ.6.56 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. లడ్డును దక్కించుకున్న వారిని యూత్ సభ్యులు సన్మానించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, హర్షవర్ధన్, మధు, శ్రీకాంత్ మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ సిద్ధాంతకర్త పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు హనుమంతు రెడ్డి, మహేందర్, బీజేపీ మండల అధ్యక్షులు కొండాపూర్ సాయి, అసెంబ్లీ కో కన్వీనర్ సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి సార కృష్ణ, బిజెపి జిల్లా నాయకులు శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గణనాథుని పూజలో ఎస్సై

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని రేజింతల్‌లో శ్రీకృష్ణ గొల్ల కురుమ యాదవ సంఘం వినాయకుడి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి హద్నూర్ ఎస్సై రాము నాయుడు ప్రత్యేక పూజలు చేశారు. కాగా ప్రజలందరినీ విఘ్నేశ్వరుడు చల్లగా చూడాలని మొక్కుకున్నారు. గణనాథుడి పూజలకు రావడం సంతోషకరమన్నారు. అనంతరం ఎస్సైని, జర్నలిస్టు సిద్దును శాలువా పూలమాలతో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. వినాయకుడి కమిటీ సభ్యులు శివ కుమార్, బీరప్ప, రాజశేఖర్, మానేన్న, మల్లేష్, శేఖర్, మల్లన్న, పోలీస్ సిబ్బంది రాజు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన చిలేమామిడి యువకులు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని చీలేమామిడి గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జహీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కండువా కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో మరోమారు సిట్టింగ్‌కే టికెట్ ఖరారు చేయడంతో అభ్యర్థి నచ్చకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్టు వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు వార్డ్‌మెంబర్ సుభాష్, ఈశ్వర్,వెంకట్,గొల్ల శేఖర్, మహేష్, సతీష్, జగదీశ్, రాజు, రవి, ప్రశాంత్, శ్రీను తదితరులు ఉన్నారు.



మోడల్ స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని నికోమేక్ పరిశ్రమ వారి సాయంతో హరే రామ హరే కృష్ణ సంస్థ వారి అక్షయ పాత్ర ఆర్గనైజేషన్ ద్వారా ప్రతీరోజు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంతో పాటు ఉదయం కూడ విద్యార్థులకు అల్పాహారం అందించాలని ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. తెలంగాణ మోడల్ స్కూల్‌తో పాటు మరో రెండు స్కూల్‌లకు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో నికోమేక్ పరిశ్రమ ప్రతినిధులు, హరే రామ హరే కృష్ణ సంస్థ వారు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం సరికాదు



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిత్యం ప్రజల్లో ఉండి కార్మికనాయకుడిగా, మాజీ ఎమ్మెల్యేగా సేవలందించిన కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీగా పెద్దల సభకు నామినేట్ చేస్తే.. గవర్నర్ తిరస్కరించటం సరికాదని నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ అన్నారు. మెట్రో రైల్ సాధన కోసం సత్యనారాయణ అలుపెరగని పోరాటం చేశాడని, జాతీయ రహదారి సాధించడం, ఎంతో మంది యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, తన సామాజికవర్గమైన ఎరుక కులస్తుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గతంలో గవర్నర్లు రాజకీయ పరమైన నాయకులను క్యాబినేట్ నిర్ణయం మేరకు నామినేట్ చేశారని గుర్తు చేశారు. గవర్నర్ తన నిర్ణయం పై పునరాలోచించుకోవాలని కోరారు.

ప్రమాదకరంగా భారత్‌నగర్ రోడ్డు

- పట్టించుకోని పాలకులు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం నుంచి భారత్‌నగర్, అల్గోల్ వెళ్లే రోడ్డు అల్గోలు బైపాస్ వద్ద పూర్తిగా దెబ్బతిన్నది. చిన్నపాటి వర్షాలకే ప్రమాదకరంగా మారుతుండడంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం పడిన చిరుజల్లుకు వాహనదారులు, స్థానికులు నానా అవస్థలు పడ్డారు. కొన్నేండ్ల నుంచి ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉన్నదని వారు వాపోయారు. కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పలు దఫాలుగా పర్యటనలు చేసి ఈ రోడ్డును పరిశీలించారు. నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేశారు. కానీ అధికారుల, పాలకుల నిర్లక్ష్యం కారణంగా గత ఐదేండ్ల నుంచి నేటికీ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారుల స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఇదే విషయమై ఆర్‌అండ్‌బి డిప్యూటీ డీఈ నర్సింలును వివరణ కోరగా.. రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచావన్నారు. కాంట్రాక్టర్లు పనులు చేపట్టకపోవడంతో ఆలస్యం జరుగుతున్నదన్నారు.

వేలాడుతూ ప్రయాణాలు

- కిక్కిరిసి వస్తున్న బస్సులతో విద్యార్థులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల కేంద్రానికి సంగారెడ్డి నుంచి సింగూరు వైపు వెళ్లే బస్సులు జనాలతో కిక్కిరిసిపోతాయి. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. సమయానికి బస్సులు లేకపోవడం.. ఉన్న బస్సులు కూడా కిక్కిరిసి వస్తుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు, కళాశాలకు సరైన సమయంలో చేరుకోవాలనే ఉద్దేశంతో బస్సు డోర్ వద్ద ఒక్క చేతితో వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. పొరపాటున చేయి జారితే.. ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంటున్నది. ఇప్పటికైనా ఆర్టీసీ సిబ్బంది స్పందించి.. విద్యార్థులకు సరిపడా బస్సులను నడపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనియెడల విద్యార్థులను అందరిని ఏకం చేసి సంగారెడ్డి ఆర్టీసీ డిపోమేనేజర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

గ్రూపు-1 అభ్యర్థులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడానికి ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బాధ్యత వహిస్తూ.. అభ్యర్థులకు న్యాయం చేయాలని జోగిపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద అందోల్ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ తప్పిదాలు జరుగుతున్నాయన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఒకసారి పేపర్ లీకేజీ వలన, రెండోసారి ఓఎంఆర్ షిట్స్ పై అభ్యర్థి హల్ టికెట్ నెంబర్ వేయకుండా, బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో రద్దు అయ్యాయన్నారు. టీఎస్పీఎస్సీ వైఫల్యం కారణంగా అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టీఎస్పీఎస్సీని మొత్తం ప్రక్షాళన చేయాలన్నారు. ప్రస్తుతమున్న చైర్మెన్‌ని, సభ్యులను తొలగించి కొత్త చైర్మెన్, సభ్యులను నియమించాలని కోరారు. అభ్యర్థులకు లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జోగిపేట టౌన్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, సంతోష్, అక్షయ్, ఎస్ఎఫ్ఐ, నాయకులు శ్రీకాంత్, రాజు, అనిల్, మహేష్, బి.ఉదయ్ కిరణ, ప్రవీణ్, భరత్, వంశీ, జోగినాథ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు సరికాదు



నవతెలంగాణ-జహీరాబాద్

మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహించడం మంచి పరిణామం కాదని ఎంపీపీ గిరిధర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్యలు ఎక్కడికక్కడ తిష్టవేసి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. అధికారులు కేవలం ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారే తప్పా.. సమస్యలను పరిష్కరించడం లేదని సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, సతేందర్ వీరిశెట్టిలు ఆరోపించారు. గత సమావేశాల్లో లేవనెత్తిన ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కానందునే.. అధికారులు సమావేశానికి రాకుండా ముఖం చాటేశారన్నారు. ఉపాధ్య క్షులు. వి.రాములు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి సుమతి, ఎంపీటీసీలు సర్పంచ్లు హాజరయ్యారు. గతంలో చేసిన పనులకు పల్లె ప్రగతి, స్వచ్ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డు మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా కొత్తూర్-బినకు రావడంతో బి.జగన్మోహన్, సర్పంచ్, గత 15 ఏండ్లుగా మండలంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ స్వచంద పదవి విరమణ పొందిన వహీదోద్దిన్, మరియు ఈజీఎస్ టీఏ రాజులను పూలమాల శాలువాలతో సన్మానించారు.

317 జీవో ఉపాధ్యాయ బాధితులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

317 జీ.వో ద్వారా ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారిని తక్షణమే సొంత జిల్లాలకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ వట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భార్యాభర్తలను ఒకే దగ్గరకు చేర్చిన ప్రభుత్వం.. మిగిలిపోయిన మరికొందరిని కూడా త్వరితగతిన రప్పించి చేర్చేందుకు తగిన కృషి చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో పదోన్నతుల్లో ఆటంకాలు తొలగించి పారదర్శకంగా బదిలీల ప్రక్రియను చేపట్టాలన్నారు. పీఆర్సీ కమిటీ వేసి ఐర్ ప్రకటించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శంకర్ రాథోడ్, మండల కమిటీ కార్యదర్శులు డి.ప్రవీణ్ కూమార్, ప్రభు, నాయకులు కే.సత్యనారా యణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాజిక సేవ అవసరం



నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలని.. మానవ విలువలను పెంపొందించుకోవాలని హద్నూర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మెన్ అశోక్ అన్నారు. కళాశాలలో సోమవారం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. సంస్కారం లేని జీవితం వ్యర్థమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. వరకట్న నిషేధం, బాల్యవివాహాలు, మూఢనమ్మకాల పైన అవగాహన కలిగి ఉండాలని.. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దేశం పట్ల, దేశ ప్రజల పట్ల అంకిత భావం కలిగి ఉండాలని.. ఎన్ఎస్ఎస్ వాలంటరీగా విద్యార్థులు దేశ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్.. ఎన్ఎస్ఎస్ ఉద్దేశాలను, ఎన్ఎస్ఎస్ పట్ల విద్యార్థులకు ఉండాల్సిన అంకిత భావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జగదీశ్వర్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, దేవేందర్, రాములు, నర్సింలు, సౌందర్య, బాలరాజ్, బాబా, శశికళ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంబాలపల్లి నూతన బీటి రోడ్డు ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని కంబాలపల్లి గ్రామంలో వికారాబాద్ పీడబ్ల్యూ రోడ్డు నుంచి కంబాలపల్లి వరకు 1.6 కిలోమీటర్ దూరానికి రూ.1.28 కోట్లతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును బీఆర్ఎస్ యువ నాయకులు చింతా సాయినాథ్.. ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ శ్రీహరి ఆధ్వర్యంలో యువకులు ఆటాపాటలతో, డప్పు వాయిద్యాలతో, పటాకులు కాలుస్తూ, స్వీట్లు పంచుతూ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ.. కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ.. నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న చింతా ప్రభాకర్‌ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి.. ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్, పార్టీ మండలాధ్యక్షులుఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిపోద్దిన్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల మంజూరీలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-కొండాపూర్

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ ఆరోపించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టి ఏండ్లు గడుస్తున్నా మంజూరు చేయడం లేదన్నారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులను ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకానికి రేషన్ కార్డును జత చేయాలని చెబుతూ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుంటే ప్రజలు ఎలా దరఖాస్తులు చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం రేషన్ కార్డులను దరఖాస్తు చేసుకున్న వారికి కొత్తగా పెళ్లయిన వారందరికీ వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ సేవాలాల్ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్యాపేట మోష, షరీఫ్, జివయ్య, నగేష్, నర్సింలు పాల్గొన్నారు.

రెండో రోజుకు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన స్వీపర్, మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె సోమవారానికి రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆలనా పాలన చూసేవారి దిక్కు లేకుండా పోయిందన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికైనా స్వీపర్లను, టెక్నీషియన్లు, అటెండర్‌లను నియమించాలన్నారు. స్వీపర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. మన ఊరు మనబడి పథకంతో పాఠశాలల అభివృద్ధి చెందని కాంట్రాక్టర్ల జేబులు నింపారని ఆరోపించారు. ప్రభుత్వం స్వీపర్లకు మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ జిల్లా సహాయ కార్యదర్శి యాదమ్మ కార్మికులు సుజాత, గాలెమ్మ, స్వరూప, లక్ష్మీబాయి, హసీనా బేగం రాములు తదితరులు పాల్గొన్నారు.

నందికంది ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి డి.అంజయ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా 24 పాఠశాలలో భౌతిక వనరులు సమకూర్చామన్నారు. అందులో 9 ఉన్నత పాఠశాలలు, 3 ప్రాథమికోన్నత పాఠశాలలు,12 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయన్నారు. 9 ఉన్నత పాఠశాలలకు డిజిటల్ టీ.వీలను సరఫరా చేసినట్టు తెలిపారు. 8,9,10 తరగతులకు డిజిటల్ తరగతులు కొనసాగుతాయన్నారు. డిజిటల్ తరగతుల బోధన వలన విద్యార్థులు సులభంగా నేర్చుకుంటారన్నారు. కొన్ని పాఠశాలలో ఇంటర్నెట్ సమస్య ఉందని.. త్వరలోనే పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి, నాగరత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనంద్‌నగర్‌లో మహా అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆనంద్‌నగర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె పాషా ఆధ్వర్యంలో.. ప్రతీ యేడు నిర్వహించే మాదిరిగానే కాలనీవాసులందరూ కలిసిమెలసి ఐక్యమత్యంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతీ ఒక్కరికి పేరుపేరునా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్.కె పాషా, పలువురు ముఖ్య నాయకులు, ఆనంద్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాబలంతో రావడం తథ్యమన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర కు విశేష స్పందన లభించడం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా క్షేత్రంలో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై నిరంతర కృషిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, యువ నేత పల్నాటి భాస్కర్ జిన్నారం మండలం పార్టీ కాంగ్రెస్ శ్రేణులు నాయకులు రవి, శంకరయ్య, శివశంకర్, యాదయ్య, బృందాలు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు అయిందని.. సర్కార్ తీరును నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పూరిత వైఖరి అని అన్నారు. సీఎం కేసీఆర్ తప్పుని ఒప్పుకొని.. బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, వెంకట్ రెడ్డి,దినేష్,మహేష్,ప్రవీణ్,నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆచార్య డిగ్రీ కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపటారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా - రైతులకు ధీమా



నవతెలంగాణ-మర్కుక్

రైతు భీమా - రైతులకు ఎంతో ధీమనిస్తుందని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ టి. నాగేందర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో ఇటీవల తుప్పతి ముత్యాలు రైతు మృతి చెందాడు. సోమవారం రైతు బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు అందజేయడానికి బ్యాంకు ,ఇతర వివరాలను వారి కుటుంబ సభ్యుల నుంచి సేకరించమన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప ప్రతి సంవత్సరం రైతు బీమా పథకం గురించి రైతు వివరాలను సేకరిస్తుందని, వారి తరఫున ఎల్ఐసి కి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు మృతి చెందిన రైతులకు ఐదు లక్షల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ , ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి ,కిషోర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి ,విస్తరణ అధికారి రజినీకాంత్ ,తదితరులున్నారు.

ఘనంగా కుంకుమార్చన,మహా అన్నదానం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలోని నాలుగవ వార్డు పరిధిలోని భరత్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం బ్రిలియంట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన, మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దాసరి సమ్మయ్య,దాసరి శివ,కొట్టె గణేష్, హేమంత్,లడ్డు శివ,కళ్యాణ్,వేణు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సుగుణ



నవతెలంగాణ-బెజ్జంకి

మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండలానికి చెందిన ఇరుమల్ల సుగుణ నియామకమయ్యారు.సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ సత్యనారాయణ మండల నాయకులతో కలిసి సుగుణకు నియామకపత్రమందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లాధ్యక్షురాలు లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులకు సుగుణ కృతజ్ఞతలు తెలిపారు.నాయకులు ఒగ్గు దామోదర్,రత్నాకర్ రెడ్డి,మండల మహిళాధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రధానమంత్రి పేద ప్రజలకోసం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా గురించి ప్రజలకు అవగాహన కల్పించి, తన సొంత ఖర్చులతో కార్డును తయారు చేసి ఇప్పించనున్నట్లు 17వ వార్డులో కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 17వ వార్డులో ఉన్న ప్రజల యొక్క వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేశామని తెలిపారు. కార్డులను వారం రోజులలో సొంత ఖర్చులతో ప్రింట్ చేయించి ఇవ్వనున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

దుర్భర జీవితం గడుపుతున్న నిర్వాసిత కుటుంబాలు

- భూములు కోల్పోయిన నిర్వాసితుల ఉసురు ఊరికే పోదు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూములు తిరిగి అప్పగిస్తాం
- గజ్వేల్ లో పర్యటించిన కామారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు
- మాజీ మంత్రి షబ్బీర్ అలీ



నవతెలంగాణ-వర్గల్

అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ పేదల భూములు కొల్లగొట్టి వ్యాపారం చేస్తున్నట్లు మాజీ మంత్రి , కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ విమర్శించారు . సోమవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి , కామారెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలసి గజ్వేల్ , వర్గల్ , ఆర్ అండ్ ఆర్ కాలనీ, నాచారం తదితర ప్రాంతాలను పర్యటించి నిర్వాసిత కుటుంబాలతో మాట్లాడారు . ప్రాజెక్టుల పేరుతో పచ్చటి పంట పొలాలను స్వాధీనం చేసుకున్న సీఎం కేసీఆర్ బడా కార్పొరేట్లకు అప్పగించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శించారు . కనీసం హామీ ఇచ్చిన ప్యాకేజీ సైతం వర్తింపజేయకపోవడంతో నిర్వాసిత కుటుంబాలు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నట్లు స్పష్టం చేశారు . అయితే కాంగ్రెస్ అధికారం చేపట్టగానే వారి భూములను తిరిగి అప్పగిస్తుందని , అంతేకాకుండా నిర్వాసిత కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉండి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు . భవనాలు , రోడ్లు తప్ప గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని , అది కూడా కమిషన్లు వచ్చే పనులే చేపడుతున్నట్లు ఎద్దేవా చేశారు . బాధిత కుటుంబాలను నడి రోడ్డుపై ఉంచిన సీఎం కేసీఆర్ కు పేదల ఉసురు తప్పకుండా తగులుతుందని , నిర్వాసిత మహిళలు కంటతడి పెడుతున్నప్పటికీ ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని తెలిపారు . హక్కుగా రావాల్సిన ప్యాకేజీ కోసం డిమాండ్ చేస్తే అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు . సర్వం కోల్పోయిన పేదలను ఆదుకోవాల్సిన సర్కార్ గొప్పలు చెప్పుకుంటూ పేదలను పక్కదారి పట్టిస్తున్నట్లు చెప్పారు . గజ్వేల్ రేకుల బస్టాండ్ సిఎం కేసీఆర్ , హరీష్ రావులకు డల్లాస్ , న్యూయార్క్ , లండన్ లలోని బస్టాండ్ లాగా కనిపిస్తుండగా , మాకు మాత్రం రేకుల బస్టాండ్ కనిపిస్తుందని అన్నారు . గజ్వేల్ లో అభివృద్ధి శూన్యమని , బిల్డింగులు , రోడ్లతో పేదలకు ఒనగూరే ప్రయోజనం ఏమిటని నిలదీశారు . గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తి దశలో , నాణ్యతా లోపంతో ఉండగా , పదేళ్ల కావస్తున్నప్పటికీ ఇంకా ఎప్పుడు నిర్మించి ఇస్తారని ప్రశ్నించారు . గజ్వేల్ దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దామని సీఎం కేసీఆర్ ప్రకటించుకుంటుండగా , గ్రామాల్లో మాత్రం కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి మినహా ఏమి కనిపించడం లేదని అన్నారు . ఏళ్ల తరబడిగా రింగు రోడ్డు అసంపూర్తి దశలో ఉందని , గజ్వేల్ లో ఐదు వేల ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇప్పటికీ నెరవేర్చలేదని గుర్తు చేశారు . గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొంటూ సీఎం కేసీఆర్ కామారెడ్డి వైపు దృష్టిపెట్టగా , అయితే కామారెడ్డి ప్రాంతంలోని పేద ప్రజలు తమ భూములు కోల్పోతామనే భయంలో ఉన్నట్లు వివరించారు . ఈ కార్యక్రమంలో నేతలు నాయిని యాదగిరి , మల్లారెడ్డి , భాస్కర్ రెడ్డి , నరేందర్ రెడ్డి , సందీప్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , విద్యా కుమార్ , మోహన్ , సదానంద రెడ్డి , రాములు గౌడ్ , గుర్రాల యాదయ్య , భానుగౌడ్ , న్యాయవాదులు గోపాలరావు , సాజిద్ బేగ్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి తదితరులు పాల్గొన్నారు

మాతృమూర్తుల ఆరోగ్యమే శిశువుకు రక్షణ



నవతెలంగాణ రాయపోల్:

మాతృమూర్తులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే శిశువు సురక్షితంగా ఉంటారని గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవడం వలనే తల్లీ బిడ్డ ఇద్దరు సురక్షితంగా ఉంటారని సపర్ వైజర్ షబానా అన్నారు.సోమవారం రాయపోల్ వడ్డేపల్లి గ్రామలలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మించాలి అంటే తల్లి తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు రోజు పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం వలన కలిగే ఉపయోగాలపై గర్భిణీ,బాలింత స్త్రీలందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు ఈ సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురి కావద్దని, ఆరోగ్యానికి హాని కలిగించే ఏ పని చేయకూడదని, ఎల్లప్పుడూ ఆనందంగా ఉన్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారని తెలియజేశారు. ప్రతి మహిళకు జీవితంలో అమ్మ అని పిలిపించుకోవాలని ఎంతో కుతూహలంగా ఉంటుందని అమ్మతనం అనేది ఎంతో అద్భుతమైనదన్నారు. కాబట్టి గర్భిణీలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పండంట బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రేణుక,లావణ్య, విద్యార్థులు, గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలి

సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్



నవ తెలంగాణ - దౌల్తాబాద్

తెలంగాణ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇంఛార్జి జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పులుగారి నవీన్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ పంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తున్నామని చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు పులుగారి నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింలు,ఉపాధ్యక్షులు వెంకట రాజిరెడ్డి,ముత్యంగారి నవీన్, స్వామి, రాజిరెడ్డి, మహేష్, నర్సింలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో అన్నదానం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

వినాయక ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో సోమవారం వివేకానంద సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. విఘ్నేశ్వరుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందన్నారు. అదే మాదిరిగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ శ్రీనివాస్ గుప్తా బానప్ప గారి అంజిరెడ్డి నరసింహారెడ్డి బంధువుల షాదుల్లా ,స్వామి, రెడ్డి రవి, ఏనుగుల స్వామి ,కరుణాకర్ రెడ్డి, పురుషోత్తం బ్యాటరీ శివ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఎంపీటీసీ ఆదివనిత వేణుగోపాల్



నవ తెలంగాణ - దౌల్తాబాద్



గర్భిణీలు,బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్, దీపాయంపల్లి సర్పంచి దేవుడి లావణ్య నరసింహారెడ్డిలు సూచించారు. దౌల్తాబాద్ పట్టణ అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు సోమవారం గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అంగన్వాడీ నా రెడ్డి అరుణ , ప్రతిభ, సులోచన తదితరులు పాల్గొన్నారు.